ప్రజాశక్తి

గురువారం 21 డిసెంబర్ 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

# కళ్లాల్లోనే ధాన్యం కొనుగోలు

- ఆర్‌బికేల ఆంక్షలతో విక్రయానికి రైతుల మొగ్గు
- రంగుమారిన వెరైటీకి విడుదలవ్వని మార్గదర్శకాలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు మొక్కుబడిగా పనిచేస్తున్నాయి. ఆర్‌బికేల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియ మందకొడిగా సాగుతోంది. ప్రస్తుతం ధాన్యం ధర మార్కెట్‌లో భారీగా పెరగడం వల్ల తుపానుకు దెబ్బతినకుండా నాణ్యతగా ఉన్న ధాన్యంను వ్యాపారులు రైతుల నుంచి పొలాల్లోనే కొనుగోలు చేస్తున్నారు.

డెల్టా ప్రాంతంలో మిచౌంగ్ తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పొలాల్లో వరి నూర్పిడిలు జరుగుతున్నాయి. తడిసిన రంగుమారిన ధాన్యంను మిల్లర్లు ఇంకా కొనుగోలు చేయడం లేదు. గుంటూరు జిల్లాలో 1.05 వేల ఎకరాలు, పల్నాడు జిల్లాలో 20 వేల ఎకరాల్లో వరికి నష్టం జరిగింది. ఈక్రాప్‌లో నమోదుచేసుకున్న వారి నుంచి ధాన్యం కొనుగోలు చేస్తామని అధికారులు చెబుతున్నారు.

వరిసాగు చేసిన వారిలో 60 శాతం మంది కౌలు రైతులు ఉన్నారు. వీరిలో ఎక్కువమందికి సిసిఆర్‌సి కార్డులు లేకపోవడం వల్ల ఈ క్రాప్‌లో నమోదు కాలేదు. కొంత మంది రైతులకు సంబంధించి కౌలు కొంత భూమి, సొంతంగా కొంత భూమి సాగు చేశారు. పూర్తిగా కౌలుకు భూమి తీసుకుని సాగు చేసిన వారు ఉన్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో వరి సాగు చేసిన వారికి తొలుత వర్షాభావం, ఆ తరువాత తుపాను రూపంలో అనేక ఇబ్బందులు ఎదురయ్యాయి. వరి పంట నీటిలో పూర్తిగా మునిగి భారీగా నష్టం జరిగింది. పలు చోట్ల వరి కంకులు మొలకెత్తాయి. తడిసిన ధాన్యం కొనుగోలుకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఇంకా మార్గదర్శకాలు రాలేదు.

తుఫాన్ వల్ల దెబ్బతిన్న ధాన్యంను పరిశీలించిన కేంద్ర ప్రభుత్వ అధికారులు గత శుక్రవారం ప్రత్తిపాడు నియోజకవర్గంలో పర్యటించారు. కేంద్ర ప్రజా పంపిణీ ఆహార శాఖ, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా క్వాలిటీ కంట్రోల్

▶ 2లో

### కౌలురైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఆత్మహత్యాయత్నం చేసిన మండలంలోని వీర్లపాలేనికి కౌలురైతు నెమలికంటి కిషోర్ (46) బుధవారం మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. కిషోర్‌కు కుమార్తె, కుమారుడు ఉండగా ఏడాది కిందట తన కుమార్తె వివాహం చేశాడు. ఇందుకుగాను రూ.రెండు లక్షల వరకూ అప్పులయ్యాయి. మరోవైపు తాను కౌలుకు సాగు చేస్తున్న ఐదెకరాల వరి ఇటీవల తుపానుకు తీవ్రంగా దెబ్బతింది. దీంతో అప్పుల ఒత్తిడి పెరిగి తీవ్ర మనస్థాపానికి గురైన కిషోర్ మంగళవారం రాత్రి పురుగు మందు తాగాడు. గమనించిన కుటుంబీకులు మంగళగిరిలోని ఎన్నారై ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న కిషోర్ బుధవారం మరణించాడు. హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసరావు కేసు నమోదు చేశారు.

ముట్టడిలో మాట్లాడుతున్న పాశం రామారావు

# పట్టాల కోసం ముట్టడి

- ఎమ్‌టిఎంసి ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో పేదల ఆందోళన
- పెద్దలకు ఇస్తున్నా పేదలను ఎందుకు విస్మరిస్తున్నారని నిలదీత
- ఇచ్చే వరకూ పోరాడతామని హెచ్చరిక - కమిషనర్ హామీతో విరమణ

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి నియోజకవర్గంలో ఎన్నో ఏళ్ళుగా వివిధ రకాల ప్రభుత్వ భూముల్లో ఇళ్లేసుకుని నివాసం ఉంటున్న పేదలకు ఇళ్ల పట్టాలను వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు కొద్దిరోజులుగా రిలేదీక్షలు చేస్తున్న పేదలు, సిపిఎం నాయకులు బుధవారం మంగళగిరి - తాడేపల్లి నగరపాలక సంస్థ (ఎమ్‌టిఎంసి) కార్యాలయాన్ని ముట్టడించారు. గేటు ఎదుట బైఠాయించి అధికారుల రాకపోకలను అడ్డుకున్నారు. కార్యక్రమానికి సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ఎస్ చెంగయ్య అధ్యక్షత వహించారు. రామారావు మాట్లాడుతూ 30 వేల మంది ఇళ్లేసుకుని జీవిస్తుంటేవ వారిలో 10 వేల మందికే పట్టాలిచ్చారని, మరో 20 వేల మంది ఎదురు చూస్తున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. అభ్యంతరం లేని స్థలాల్లో ఇళ్లకూ పట్టాలివ్వడం లేదని, తొలగించిన ఇళ్ల స్థానంలో ప్రత్యామ్నాయ ఇళ్ల స్థలాలు ఇవ్వడం లేదని మండిపడ్డారు. రాజధానికి ఇచ్చిన భూముల్లో డొంక పోరంబోకు

▶ 2లో

# డిమాండ్లను నెరవేర్చే వరకూ సమ్మె

**అంగన్వాడీల దీక్షా శిబిరంలో ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు - గుంటూరులో భిక్షాటన, నరసరావుపేటలో వంటావార్పుతో నిరసన**

ప్రజాశక్తి-గుంటూరు

అంగన్వాడీల ప్రధాన డిమాండ్లైన వేతనాల పెంపు, గ్రాట్యుటీపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు కోరారు. అంగన్వాడీల నిరవధిక సమ్మె 9వ రోజుకు చేరింది. గుంటూరు కలెక్టరేట్ ఎదుట కొనసాగుతున్న సమ్మె శిబిరానికి అంగన్‌వాడీ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి టి.రాధ అధ్యక్షత వహించారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ వేతనాల పెంపు, గ్రాట్యుటీ వంటి ప్రధాన డిమాండ్లు పట్టించుకోకుండా ఇతర డిమాండ్లు పరిష్కరిస్తామని ప్రభుత్వం చెప్పటం సరికాదన్నారు. తెలంగాణ కంటే రూ.వెయ్యి అదనంగా వేతనం ఇస్తామని జగన్మోహన్‌రెడ్డి గత ఎన్నికలకు ముందు వాగ్దానం చేశారని, తెలంగాణలో రూ.13,500 ఇస్తుండగా, ఏపీలో రూ.11500 మాత్రమే ఇస్తున్నారని చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటి రూ.5 లక్షలు ఇవ్వాలని కోరారు. ఈ ప్రధాన సమస్యలపై స్పష్టత వచ్చేవరకూ సమ్మె కొనసాగించడానికి

▶ 2లో

గుంటూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, నరసరావుపేటలో వంటావార్పుతో నినదిస్తున్న అంగన్వాడీలు

### సమ్మె ప్రభుత్వం వైఫల్యమే

**అంగన్వాడీల పోరాటానికి సిపిఎం సంపూర్ణ మద్దతు**

**ప్రజలు, ప్రజా సంఘాలూ అండగా నిలవాలి**

**సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్**

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

అంగన్వాడీల సమ్మె ప్రభుత్వ వైఫల్యాలకు నిదర్శనమని, వారికిచ్చిన హామీలను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి విస్మరించారని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కోటప్పకొండ రోడ్డులో పల్నాడు విజ్ఞాన కేంద్రంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈనెల 12 నుండి అంగన్వాడీలు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్నారని, సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకూ ఢిల్లీలో రైతు పోరాటం స్ఫూర్తితో సమ్మెను విజయవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అంగన్వాడీల పోరాటానికి

▶ 2లో

### 26 నుండి ఆడుదాం ఆంధ్ర పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో ఈనెల 26 నుండి ఫిబ్రవరి 10వ తేది వరకు 47 రోజులు పాటు నిర్వహించే 'ఆడుదాం ఆంధ్ర' క్రీడా పోటీలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి చెప్పారు. ఈ అంశంపై కలెక్టర్లతో తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుండి సిఎం జగన్మోహన్‌రెడ్డి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా బుధవారం సమీక్షించారు. గుంటూరు కలక్టరేట్ నుండి కలెక్టర్‌తోపాటు జెసి

▶ 2లో

### చిరుధాన్యాలతో జీవితం సుఖమయం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

నేటి ఆధునిక సమాజంలో వస్తున్న మార్పుల్లో భాగంగా సుఖమయ జీవనానికి చిరుధాన్యాల తోడ్పాటు అవసరమని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ పి రాజశేఖర్ అన్నారు. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం సందర్భంగా వర్సిటీలోని ఫుడ్ అండ్ న్యూట్రిషన్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం మిల్లెట్ ఫెస్ట్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వీసీ

▶ 2లో

## 26 నుండి ఆడుదాం ఆంధ్ర పోటీలు

(మొదటి పేజీ తరువాయి)

జి.రాజకుమారి, మేయర్ మనోహర్ నాయుడు, కమిషనర్ కీర్తి చేకూరి, ఎమ్మెల్యేలు ముస్తఫా, మద్దాళి గిరిధర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో 567 గ్రామ, వార్డు సచివాలయాలు, 18 మండలాలు, 7 నియోజకవర్గాలు, జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహిస్తామన్నారు. ఇందుకుగాను జిల్లా వ్యాప్తంగా 244 క్రీడా ప్రాంగణాలను, 312 మంది పీఈటీలు, పీడీలను జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఎంపిక చేసినట్లు తెలిపారు. 1,24,972 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, 567 గ్రామ/వార్డు సచివాలయాల్లో 232 మైదానాలను గుర్తించామని, 22,453 క్రీడా పరికరాలు జిల్లాకు అందాయని, వీటిని గ్రామాలకు సరఫరా చేశామని వివరించారు. అనంతరం స్థానిక నల్లపాడులోని లయోలా పబ్లిక్ స్కూల్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ఏటుకూరులోని సత్యసాయి స్కూళ్ళలోని మైదానాల్లో ఆటల పోటీల నిర్వహణకు చేపట్టిన పనులను కలెక్టర్, జెసి, కమిషనర్, పరిశీలించారు. క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో క్రీడలకు అవసరమైన ఆట స్థలాలతో పాటు మౌలిక వసతులూ ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమాల్లో ఆర్‌డిఒ పి.శ్రీఖర్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలతో జీవితం సుఖమయం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ మనం తీసుకునే ఆహారం మన ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని, అధిక పోషక విలువలున్న చిరుధాన్యాలను ఆహారంగా తీసుకుంటే అనేక లాభాలు ఉంటాయని చెప్పారు. అనంతరం చిరుధాన్యాల వల్ల ఉపయోగాలపై రెక్టార్ ప్రొఫెసర్ పి.వరప్రసాద్‌మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ మాట్లాడారు. ఫెస్ట్ ఉద్దేశాన్ని విభాగాధిపతి డాక్టర్ కె.వి.శాంతిశ్రీ వివరించారు. అధ్యాపకులు డాక్టర్ బి.భవిత, డాక్టర్ సిహెచ్.మంజుల, డాక్టర్ డి.జలజకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్పిన్నింగ్ మిల్ కార్మికులకు కంటి వైద్యశిబిరం

**ప్రజాశక్తి - చేబ్రోలు :** స్థానిక శ్రీ వెంకటలక్ష్మి నరసింహ స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో కార్మికులకు హెల్ప్ ఫౌండేషన్ (సత్తెనపల్లి), నేత్రాలయ ఐ కేర్ (తెనాలి) సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. శిబిరాన్ని కంపెనీ జనరల్ మేనేజర్ రవికుమార్ ప్రారంభించారు.

అవగాహన సదస్సులో మాట్లాడుతున కె ఎస్ లక్ష్మణరావు

## గ్రూప్-2 పరీక్షలపై అవగాహన

**ప్రజాశక్తి -తెనాలిరూరల్**

పోటీ పరీక్షలకు సిద్ధపడాలంటే విద్యార్థులకు ఓపిక, సహనం అవసరమని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. స్థానిక ఎన్జీవో కళ్యాణమండపంలో బుధవారం నిర్వహించిన ఎపిపిఎస్సి గ్రూప్-2 ఉచిత అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత ఆయన రచించిన 'ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ-ఆంధ్రుల సామాజిక ఆర్థిక చరిత్ర' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. యుటిఎఫ్ జెవివి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రూప్-2 ప్రిలిమ్స్ రాసే విద్యార్థులు చరిత్ర, భూగోళ శాస్త్రం, భారతీయ సమాజం, కరెంట్ అఫైర్స్, మెంటల్ ఎబిలిటీ అంశాలపై పట్టు సాధించాలని చెప్పారు. వార్తాపత్రికలు చదివి నోట్స్ తయారు చేసుకొని దానిపై శ్రద్ధ పెట్టాలని అన్నారు. గతంలో జరిగిన పరీక్షల్లో ప్రశ్నాపత్రాలు ఏ విధంగా వచ్చాయో చూసి వాటిపై అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో కెవిఆర్ అండ్ జయలక్ష్మి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వైస్ ప్రెసిడెంట్ మాదాల క్యూరి, విజెజె నాయకులు మల్లేశ్వరరావు, షేక్ అహ్మద్ హుస్సేన్, సాంబశివరావు, ప్రధానోపాధ్యాయులు కె. శ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు ఎం. శివసాంబిరెడ్డి, ఎన్జీవో నాయకులు బి.కష్ణమోహన్ పాల్గొన్నారు.

# పట్టాల కోసం ముట్టడి

(మొదటి పేజీ తరువాయి)

పోరంబోకు భూములు, చెరువు భూములున్నా వాటిని తీసుకున్నారని, పేదలు నివాసం ఉంటున్న ప్రాంతాల్లో పట్టాలివ్వడానికి ప్రభుత్వానికి ఎందుకు చేతులు రావడం లేదని ప్రశ్నించారు. తాడేపల్లి పట్టణంలోని సుందరయ్య నగర్, కృష్ణనగర్, రామయ్య కాలనీ, పుష్కరాల సందర్భంగా రోడ్డు మార్గంలో ఉన్నవారిని తొలగించిన వారికి ప్రత్యాయంగా స్థలాలు చూపలేదని తెలిపారు. కొలనుకొండ, వడ్డేశ్వరం అసైన్డ్ భూములు, కొండ పోరంబోకు భూముల్లో నివాసం ఉంటున్న పేదలకు పట్టాలు ఇవ్వాలన్నారు. కుంచనపల్లి నుండి చిరావూరు వరకు పిడబ్ల్యూడి కట్టలపై నివాసముంటున్న పేదలకు, రైల్వే స్థలాల్లో ఇల్లు వేసుకుని నివాసం ఉన్నవారికి పట్టాలివ్వడం లేదన్నారు. మంగళగిరి పట్టణంలోని రత్నాల చెరువు, కొండ చుట్టూ ఉన్న ప్రాంతం, పానకాల స్వామి గుడిమెట్ల వద్ద, పావురాల కాలనీ తదితరు ప్రాంతాల్లో ఇళ్లేసుకుంటున్న వారికీ పట్టాలు ఇవ్వాల్సి ఉందని చెప్పారు. ఇదేతీరు కొనసాగితే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్పొరేషన్ పరిధిలో ప్రజలను అవస్థ పెడుతున్న డ్రెయినేజీ సమస్యనూ వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దళితులకు శ్మశాన స్థలాల్లేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే స్థలాలు కేటాయించాలని కోరారు.

### ప్రభుత్వ స్థలాలన్నీ ప్రజలవే

ప్రభుత్వ స్థలాలన్నీ ప్రజలవే అని, పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సూర్యారావు అన్నారు. కార్పొరేట్లకు ఏ భూమినైనా క్షణాల్లో రాసిస్తే రాసిస్తున్నారని, ఆడవులనూ కట్టబెడుతున్నారని, అలాంటిది అభ్యంతరం లేని స్థలాల్లో ఇళ్లేసుకున్న పేదలకు పట్టాలెందుకివ్వరని ప్రశ్నించారు. రెవెన్యూ చట్ట ప్రకారం పట్టాలు ఇవ్వాల్సి ఉన్నా ఇవ్వడం లేదని విమర్శించారు. పట్టాలిచ్చే వరకూ పోరాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

### సిపిఎం ఎమ్మెల్యే ఉన్నప్పుడు పట్టాలు

మంగళగిరి ఎమ్మెల్యేగా నిమ్మగడ్డ రామ్మోహన్‌రావు ఉన్న సమయంలో వివిధ గ్రామాల్లో ఇళ్లేసుకున్న వందల మందికి పట్టాలిచ్చినట్లు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.రవి గుర్తు చేశారు. అప్పుడు లేని అభ్యంతరాలు ఇప్పుడెందుకని ప్రశ్నించారు. మంగళగిరి పట్టణంలోని గండాలయపేటలోని దేవస్థానం భూమిలో ఇళ్లేసుకున్న వారికి పట్టాలిస్తామనే ఎమ్మెల్యే హామీ నెరవేరలేదని, పట్టాలిచ్చే వరకూ పోరాడాలని సీనియర్ నాయకులు జెవి రాఘవులు పిలుపునిచ్చారు. పేదలకు ప్రభుత్వం స్థలాల్విని నేపథ్యంలో కమ్యూనిస్టులు పోరాటం ద్వారా పేదలు ఇళ్లేసుకున్నారని, స్థలమిచ్చి ఇళ్లు కట్టించాల్సిన బాధ్యత ఉన్న ప్రభుత్వం కనీసం పట్టాలైనా ఇవ్వడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇ.అప్పారావు మండిపడ్డారు. 50 ఏళ్ల క్రితమే ఆత్మకూరులో కొన్ని ప్రాంతాల్లో డికె పట్టాలిచ్చారని, ఆ విధంగా ఇచ్చినా ఇబ్బంది ఉండదని సీనియర్ నాయకులు ఎం.పకీరయ్య అన్నారు. పేదలను పాలకులు చులకనగా చూస్తున్నారని, హామీలిస్తున్నారేగాని అమలు చేయడం లేదని సిపిఎం తాడేపల్లి పట్టణ, రూరల్ కార్యదర్శులు బి.వెంకటేశ్వర్లు, డి.వెంకటరెడ్డి విమర్శించారు. పేదలకు పట్టాలంటే అభ్యంతరం పెడుతున్న ప్రభుత్వం సీతానగరం కొండపైన స్వామీజీకి ఎలా ఇచ్చారని నిలదీశారు.

కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

### మురుగు నీరు ఎత్తిపోసుకోవడానికి నెలకు రూ.2 వేల ఖర్చు

ఇదిలా ఉండగా తాడేపల్లిలోని సుందరయ్య నగర్‌లో డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపర్చాలని ఆ ప్రాంత ప్రజలు సిపిఎం నాయకులు ఉష ఆధ్వర్యంలో కమిషనర్ వి.నిర్మల కుమార్‌కు విన్నవించారు. డ్రెయినేజీ వ్యవస్థ లేని కారణంగా మురుగు నీటిని గుంతల్లో నిల్వ చేసుకోవాల్సి వస్తోందని, వాటిని ప్రతినెలా రూ.2 వేలు వెచ్చించి ఎత్తి పోసుకోవాల్సిన దుస్థితి నెలకొందని వివరించారు.

### కమిషనర్‌కు వినతి

సమస్యలపై కమిషనర్ వి.నిర్మలకుమార్‌కు నాయకులు వినతిపత్రం ఇచ్చారు. ఆయన స్పందిస్తూ రెవెన్యూ సంబంధించిన ఇళ్ల స్థలాల సమస్యను తహశీల్దార్, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామని చెప్పారు. డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటామని హామీని ఇచ్చారు. దీంతో ఆందోళన ముగిసింది. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వై.కమలాకర్, సీనియర్ నాయకులు పి.బాలకృష్ణ, నాయకులు డి.శ్రీనివాస్ కుమారి, వి.వెంకటేశ్వరరావు, కె.కరుణాకరరావు, జె.శివభావన్నారాయణ, టి.శ్రీరాములు, ఎం.బాలాజీ, యు.దుర్గారావు, సిహెచ్ సీతారామాంజనేయులు, కె.వెంకటేశ్వరరావు, కె.ప్రకాష్‌రావు, పి.కృష్ణ, ఎస్.కె ఎర్రపీరు, వీర్లంకయ్య, ఇ.కాటమరాజు పాల్గొన్నారు.

# డిమాండ్లను నెరవేర్చే వరకూ సమ్మె

(మొదటి పేజీ తరువాయి)

అంగన్వాడీలు కృతనిచ్చేయంతో ఉన్నారని, ప్రభుత్వం ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు రాష్ట్రవ్యాప్త పిలుపును భాగంగా కలెక్టరేట్ ఎదుట భిక్షాటనతో నిరసన తెలియజేశారు. ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దీప్తి మనోజ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి డిమాండ్లు పరిష్కరించాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరారు. కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర నాయకులు కె.కృష్ణ, ప్రగతిశీల కార్మిక సమైక్య నగర కార్యదర్శి ఎన్.పోతురాజు, కె.మల్లేశ్వరరావు, జనతాదళ్ పార్టీ నాయకులు ఎం.సాంబశివరావు, ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎ చిస్టి, జిల్లా అధ్యక్షులు ఎస్.కె.బాష, నగర ప్రధాన కార్యదర్శి ఎస్.కె.సైదా, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ సమ్మెకు మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో సిఐటియు నగర తూర్పు ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్, అంగన్‌వాడీ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షులు చినవెంకాయమ్మ, నాయకులు శ్యామలా, వేదవతి, జి.మెర్సి, బాజీబి, పద్మ పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-పల్నాడు జిల్లా**

తమను బెదిరించడానికి సచివాలయం, ఇతర అధికారులతో సెంటర్ తాళాలు పగలగొట్టిస్తున్న ప్రభుత్వం వాస్తవాలను గ్రహించాలని, ఆయా అధికారులు కేంద్రాలను తెరిచినా పిల్లలు, లబ్ధిదారులెవరూ రాకపోవడంతో వారు ఆటలాడుకుంటున్నారని అంగన్వాడీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పకైనా స్పందించి తమ డిమాండ్లను అంగీకరించి లబ్ధిదార్లకు నష్టం జరక్కుండా చూడాలని డిమాండ్ చేశారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని ధర్నా చౌక్ వద్ద వంటావార్పుతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయ నాయక్ మాట్లాడుతూ కేవలం చిన్నారులకు అన్నం మాత్రమే వండేందుకు సెంటర్‌లకు వచ్చిన వివోఏలు రూ.500 వేతనం అడుగుతున్నారని, మొక్కుబడిగా సెంటర్ తెరిచి మూసేస్తుండడంతో లబ్ధిదారులు కూడా ఆగ్రహంగా ఉన్నారని తెలిపారు. సమస్యలపై సిఎం నిర్లక్ష్యంగా వహించడంతోపాటు ఏకపక్షంగానూ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అంగన్వాడీలకు హామీలిచ్చి మోసం చేసిన ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉండాలని, ఈ పోరాటం మిగతా స్కీమ్ వర్కర్లు, ప్రభుత్వ ఉద్యోగులకు స్ఫూర్తిదాయకమని చెప్పారు. అంగన్వాడీల ఉద్యమానికి సిఐటియు పూర్తి అండగా ఉంటుందన్నారు. సిఐటియు మండల అధ్యక్షుడు షేక్ సిలార్ మసూద్ మాట్లాడుతూ అంగన్వాడీల గత పోరాటాల చరిత్ర తెలుసుకుని సిఎం స్పందించాలని, సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని కోరారు. యూనియన్ పల్నాడు జిల్లా అధ్యక్షులు కెపి. మెటిల్డాదేవి, నాయకులు నిర్మల, కవిత, ప్రసన్న, కె.రాధిక, కె.రాంబాబు, శోభారాణి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## సమ్మె ప్రభుత్వం వైఫల్యమే

(మొదటిపేజీ తరువాయి)

తమ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని ఉద్ఘాటించారు. తెలంగాణ కంటే అదనంగా జీతాలిస్తామనే సిఎం హామీ అమలు, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ, ఇతర సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు మే నెల నుండి వివిధ రూపాల్లో ఆందోళనలు చేస్తున్నారని, అయినా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో సమ్మెబాట పట్టారని చెప్పారు. సమస్యలను పరిష్కరించడం చేతగాని ప్రభుత్వం అసత్య ప్రచారాలకు తెరదీసిందని, గత ప్రభుత్వం రూ.4500 పెంచగా ఈ ప్రభుత్వం రూ.వెయ్యి పెంచి మొత్తం తామే పెంచినట్లు అసత్య ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని అన్నారు. ఇప్పటికి మూడుసార్లు చర్చలకు పిలిచిన ప్రభుత్వం కీలకమైన వేతనాలు, గ్రాట్యుటీ ప్రస్తావన లేకుండా మాట్లాడుతోందని, మరోవైపు సమ్మెను అణిచివేసేందుకు పూనుకుంటూ కేంద్రాల తాళాలను పగలగొట్టిస్తోందని విమర్శించారు. అంగన్వాడీ కేంద్రాల్లో కూర్చుంటున్న సచివాలయ ఉద్యోగులు ఏం చేయాలో అర్థమవ్వక తలలు పట్టుకుంటున్నారని చెప్పారు. అంగన్వాడీల పోరాటానికి ప్రజా సంఘాలు, ప్రజలు అండగా నిలవాలని, తాళాలు పగలగొట్టిన అంగన్వాడి సెంటర్లకు కొత్త తాళాలేయాలని కోరారు. ప్రభుత్వ బెదిరింపులను, నిర్బంధాలను భరిస్తూ అంగన్వాడీలు పట్టుదలగా నిరవధిక సమ్మె చేపట్టడం అభినందనీయమన్నారు.

## కళ్లాల్లోనే ధాన్యం కొనుగోలు

(మొదటి పేజీ తరువాయి)

మేనేజర్ శివకుమార్ నేతృత్వంలో దెబ్బతిన్న వరి ధాన్యాన్ని పరిశీలించి శాంపిల్స్ సేకరించారు. రైతుల నుండి దెబ్బతిన్న ధాన్యం శాంపిల్స్ సేకరించి ప్రభుత్వ టెస్టింగ్ లాబరేటరీ కి పంపుతామని ఈ నివేదిక అందిన వెంటనే ప్రభుత్వం ధాన్యం సేకరణ నిబంధనలు సడలింపు కొరకు నివేదిక పంపుతామని జాయింట్ కలెక్టర్ రాజకుమారి తెలిపారు. చాలా ప్రాంతాల్లో ధాన్యం రంగు మారింది. కౌలు, ఇతర పెట్టుబడి కలిపి ఎకరానికి రూ.50 వేలకు పైగా పెట్టుబడి పెట్టారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో సాధారణ రకం ధాన్యం క్వింటాలు రూ.2183 కనీస మద్ధతు ధరగా నిర్ణయించగా గ్రేడ్ఏ రకం రూ.2203గా నిర్ణయించారు. ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న డిమాండ్‌కు అనుగుణంగానే రైతులనుంచి మిల్లర్ల నుంచి కనీస మద్ధతు ధరకి ఎక్కువగా కొనుగోలు చేస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు. ఇందువల్ల రైతు భరోసా కేంద్రాలకురైతులు పెద్ద సంఖ్యలో రావడంలేదని తెలిపారు. మరో వైపులో పూర్తిగా నీటిలో మునిగిన ప్రాంతాల్లో మిగతా ప్రాంతాల్లో ధాన్యం నాణ్యత బాగుందని, దిగుబడి కూడా ఆశాజనకంగా ఉండటం వల్ల రైతుల నుంచి మిల్లర్లు 76కిలోల బస్తా రూ. 1600కి కొనుగోలు చేస్తున్నట్టు చెబుతున్నారు. బిపిటీ, సోనా మసూరి సాగు చేసినరైతులు మరోరెండు నెలలకు ధర మరింతపెరుగుతుందని భావించి పొలాల్లోనే కుప్పలు వేస్తున్నారు. కానీ తడిసిన రంగు మారిన ధాన్యం ధరమాత్రం బస్తా రూ.1200కి మించి కొనుగోలు చేసే పరిస్థితిలేదు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్‌బికేల ద్వారా విక్రయానికి రైతులు ఎక్కువమంది మొగ్గుచూపడం లేదు. ఆర్‌బికేల్లో విక్రయిస్తే నిధుల రావడంలో జాప్యం, తేమ శాతం నిబంధనలు రైతులకు ప్రతిబంధకంగా మారాయి.

# జిల్లాలో 42 మందికి విదేశీ విద్యాదీవెన

ప్రజాశక్తి-గుంటూరు

జగనన్న విదేశీ విద్యా దీవెన క్రింద జిల్లాకు చెందిన 42 మంది విద్యార్థులకు రూ.3 కోట్ల 67 లక్షల 78 వేల 275 రూపాయలు , జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం క్రింద 4 గురు విద్యార్ధులకు రూ.4లక్షలు సిఎం జగన్ మోహన్‌రెడ్డి బటన్ నొక్కి నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు జమ చేశారు. బుధవారం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి విదేశీ విద్యాదీవెన, సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహం విడుదల కార్యక్రమంలో గుంటూరు కలక్టరేట్ నుండి కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి , సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు, ఎమ్మెల్యే షేక్.మహమ్మద్‌ముస్తఫా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2022-23 మరియు 2023 -24 ఆర్థిక సంవత్సరంలో క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ రాకింగ్స్ మరియు టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ రాకింగ్ పొందిన టాప్ 50 యూనివర్సిటీలలో 21 ఫ్యాకల్టీలలో ప్రవేశ పొందిన జిల్లాకు చెందిన 42 మందికి విదేశీ విద్యాదీవెన ఇచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో కుమ్మరి, శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం , కష్ణ బలిజ, పూసల సంక్షేమం, అభివద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కోలా భవాని మణికంఠ, డిప్యూటీ మేయర్ బాలవజ్రబాబు తదితరులు పాల్గొన్నారు.

మెగా చెక్కు అందచేస్తున్న కలెక్టర్ తదితరులు

నిరసనలో ఎల్ఐసి ఉద్యోగులు

## నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి

ప్రజాశక్తి - తెనాలి

నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, వేతనం సవరణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం భోజన విరామం సమయంలో కొత్తపేట ఎల్ఐసి కార్యాలయం వద్ద ఉద్యోగులు గేట్ మీటింగ్ నిర్వహించారు. ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ మచిలీపట్నం డివిజన్ ఉపాధ్యక్షులు వేదాంతం ఫణీంద్ర మాట్లాడుతూ ఆగష్టు 2022 పెండింగ్ లో ఉన్న వేతన సవరణకు చర్యలు తీసుకోవాలని, ఉద్యోగులకు నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఉద్యోగుల నియా మకం చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డెవలప్మెంట్ ఆఫీసర్స్ నాయకులు కిరణ్ కుమార్, సిహెచ్ రమేష్, కె.రాజు, బి పూర్ణనారాయణ, టి.సురేష్, పి.సుధాకర్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బి.పీరర్పాల్, డి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## కేసుల ఎత్తివేతపై సిఎంకు కృతజ్ఞతలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

టిడిపి ప్రభుత్వ హయంలో ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలపై నమోదు చేసిన కేసులను ఎత్తివేసినందుకు నవ్యాంధ్ర యమ్మార్పీయస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు సిఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. యస్సీ వర్గీకరణ కోరుతూ తెలుగుదేశం హయాంలో ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు నిర్వహించిన ఆందోళనను ఉక్కుపాదంతో అణిచివేశారని తెలిపారు. ఇందుకు సంబంధించి నమోదు అయిన అక్రమ కేసులను రద్దు చేస్తూ తాజాగా జీవో విడుదల చేశారని శ్రీనివాసరావు తెలిపారు. ఈమేరకు శ్రీనివాసరావు బుధవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌ను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

# జిల్లాలో పర్యటించిన రోల్ అబ్జర్వర్ శ్రీధర్

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో స్పెషల్ సమ్మరి రివిజన్-2024 క్లైయిమ్స్ పరిష్కారంపై బుధవారం కలెక్టరేట్‌లో ఎస్ఎస్ఆర్ 2024 జిల్లా రోల్ అబ్జర్వర్ బి.శ్రీధర్, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జేసీ రాజకుమారి, నగర కమిషనరు కీర్తి చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఒ కె.చంద్రశేఖరరావుతో కలసి ఈఆర్వోలు, ఏఈఆర్వోలతో సమీక్ష నిర్వహించారు. శ్రీధర్ జిల్లాలో ఎస్ఎస్ఆర్ 2024 క్లైయిమ్‌ల ఎరిష్కారానికి సంబంధించి రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు.అనంతరం గుంటూరు పశ్చిమ, తూర్పు, మంగళగిరి నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయిలో పోలింగ్ బూత్‌ల వద్ద ఓటరు క్లైయిమ్‌లను, బిఎల్‌ఒల వద్ద ఓటర్ల జాబితా వివరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ కొత్తగా ఓటు కోసం అందించిన దరఖాస్తులుకు విద్యావంతులైన వారి నుంచి ఆధార్‌తోపాటు, స్టడీ సర్టిఫికేట్లు ధవ పత్రాలుగా తీసుకోవాలన్నారు. నూతనంగా ఓటు కోసం 20 సంవత్సరాల వయస్సు వారు దరఖాస్తులు అందిస్తే వారు ఇప్పటి వరకు ఓటరుగా నమోదు కాకపోవటానికి గల కారణాలను పూర్తిగా తెలుసుకొని క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించాలన్నారు. పోలింగ్ బూత్ పరిధిలో 4శాతంకు మించి ఓటరు చేరికలు ఉన్నా, రెండు శాతానికి మించి ఓట్లు తొలగింపు ఉన్నా సంబంధిత పోలింగ్ బూత్‌లోని దరఖాస్తులను క్షేత్రస్థాయిలో తప్పకుండా పరిశీలించాలన్నారు.కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీకుమారి, రవీందరరావు, గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీధర్, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ లక్ష్మీ శివజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

---

**మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్... పిడుగురాళ్ల...**

**O.S No 138/2023.**

Between:-
మద్దు ఆంజనేయులు. ...Plaintiff.
AND
కొత్త మణిదీప్. .... Defendant.

పై నెం.దావాలో ప్రతివాదిపై ప్రామిసరీ నోటు బాకీ రాబట్టుకొను నిమిత్తం వాది దావా దాఖలు చేసి ఉన్నాడు. సదరు దావాలో ప్రతివాదికి సమన్లు జారీ చేయు నిమిత్తం కోర్టు వారు ది. 5-01-2024వ తేదీకి వాయిదా వేసి ఉన్నారు. సదరు వాయిదా రోజున స్వయంగా కానీ ప్లీడర్ గారి ద్వారా కానీ కోర్టులో ఉదయం 10.30 గం.ని లకు హాజరై ఆక్షేపణలు తెలుపకొనవలసినది.లేనిచో పరోక్షమున శ్రీ కోర్టు వారు తీర్మానించగలరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం
వాయిదా : ది. 5-01-2024.

**ఇట్లు.**
**చక్కా పద్మావతి మద్దాలి, న్యాయవాది,**
**పిడుగురాళ్ల, పల్నాడు జిల్లా**

---

ప్రకటన
**మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో**

**O.S.No.78/1997 in IA No.185/2022**

Between:-
1)Karanam Venkata Subbamma (died) & others ...Petitioner/Plaintiff
And
1)Byra Sivamma (died) & others ...Respondents

To
**R5:** Thota Ankamma W/o Siddhaiah, Purushothapatnam(V), Chilakaluripet (T)(M), Palnadu (Dt)
**R6:** Vidadala Satyavathi, W/o Sri Ramulu, D.No.37-143, Purushothapatnam(V), Chilakaluripet (T)(M), Palnadu (Dt)
**R7:** Thota Sivaiah, S/o Venkata Ramayya, D.No.37-143, Purushothapatnam(V), Chilakaluripet (T)(M), Palnadu (Dt).
**R8:** Byra Siva Ramaiah, S/o Venkata Subba Rao(late), D.No.4-14-210, Anjaneyapeta, 3rd Line, Amaravarhi Road, Guntur,
**R10:** Thota Siva Ramaiah, S/o Sheshaiah, Vinayaka Nagar, Purushothapatnam(V), Chilakaluripet (T)(M), Palnadu (Dt).

పై నెంబరు గల ఫైనల్ డిక్రి పిటీషన్‌లో మీకు పిటీషనర్ ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు కావాలనే ఉద్దేశ్యముతో మీరు తీసుకొనక పోవటము చేత సదరు కోర్టు వారు మీకు ఫైనల్ డిక్రీ పిటీషన్ లో ఈ పేపరు ద్వారా మీకు నోటీసులు జారీ చేయమని ఆర్డర్ వేసినారు. వాయిదా తేది:22-12-2023న కనుక మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషములకు మీరు గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొన గలరు.

**By Order of the Court**
వాయిదా తేది:22-12-2023

**G.Sudheer Kumar,**
**M.Padmavathi,**
**Advocates,**
**Prakash Nagar,**
**Narasaraopet.**

---

ప్రకటన
**మహారాజశ్రీ పిడుగురాళ్ళ జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో**

**ఓ.యస్.నెం. 43/2022**

బిట్వీన్ :
పొన్నెకంటి వెంకటప్పయ్య .... వాది
ఎదిరి
మంగా సీతమ్మ మరియు వగైరాలు .... ప్రతివాదులు
3వ ప్రతివాది : మంగా అమృత, తండ్రి : లేటు శ్రీనివాసరావు, ఆర్/ఓ : కొత్తపాలెం గ్రామం, మాచవరం మండలం, పల్నాడుజిల్లా.

పై నెంబరు దావాలో మీకు శ్రీయుత కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను మీరు సదరు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీయుత కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ఈ పత్రికా ప్రకటన ద్వారా మీకు ఈ నోటీసు ఇవ్వడమైనది. సదరు నోటీసు ప్రకారం ది. 27-12-2023 ఉదయం 10-30 గం.లకు శ్రీయుత కోర్టువారి యెదుట మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీయుత కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

**ఇట్లు**
**బత్తుల దాసు**
**వాది తరపు అడ్వకేటు, పిడుగురాళ్ళ.**
**సెల్ : 9290527827**

---

**మహారాజశ్రీ సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో**

**ఓ.యస్.నెం.145/2015**

బిట్వీన్:
మామిళ్ళపల్లి శ్రీనివాసరావు ...వాది
మరియు
కొమ్మా శేషయ్య (డైడ్) మరియు 9 వగైరాలు ...ప్రతివాదులు

టు
**9వ ప్రతివాది:**
కొమ్మా లావణ్య, తండ్రి (లేటు) వెంకట్రావు, తుళ్ళూరు పోస్టు మరియు మండలం, గుంటూరు జిల్లా.

పై నెంబరుగల దావాలో ఇందలి వాది పై కోర్టులో మీపై మరియు మీ వగైరాలపై దావా దాఖలు చేయగా మీకు ఎన్నిపర్యాయములు దావా సమన్లు పంపిననూ మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. పై దావాలో మీ హాజరు నిమిత్తం ది.24-01-2024న వాయిదా అయి వున్నది. వాయిదా రోజు ఉదయం 10-30 గం॥లకు మీరు స్వయంగా కాని, మీ న్యాయవాది ద్వారా కాని పైకోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. అట్లు హాజరు కానియెడల మీ పరోక్షమున దావాను విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా మీకు తెలియజేయడమైనది.

**(కోర్టు వారి అనుమతితో)**
వాయిదా:24-01-2024
సత్తెనపల్లి,
తేది:20-12-2023

**యమ్.వి.చలపతిరావు,**
**వాది తరపు న్యాయవాది,**
**సత్తెనపల్లి,**
**సెల్:9246465566**

---

# GURAZALA NAGAR PANCHAYAT

## E - Procurement Notice

**Tender Notice No. : DMF/GZL/2023-24/JA, Dt.20-12-2023**

| | |
|---|---|
| 1.DMF& 15th FC Grants No. of Works/Value | 16 No / Rs. 151.78 lakhs |
| 2.Bid Document Download Starting Date & Time | 20-12-2023 at 11.30 A.M |
| 3.Bid Document Download End Date & Time | 03-01-2024 at 03:00 P.M |
| 4.Bid Submission Closing Date & Time | 03-01-2024 at 04:00 P.M |
| 5.Commercial Bid Opening Date & Time | 03-01-2024 at 04:01 P.M |

**E-Tender Website : http//tender.apeprocurement.gov.in/**
**E-Mail ID** for clarifications / Communication npgurazala@gmail.com

**Sd/-A.M.Srinivasa Rao, Commissioner,**
**Gurazala Nagar Panchayat: GURAZALA**

---

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET**
**Dispute. No.31/2019**

**Between:**
**KAPIL CHITS (KOSTA) PVT. LTD.,Macherla Branch**
Represented by its, Legal Officer.
... Disputant
A N D
**Neelapu Venkat Vamsi Krishana Reddy** & Other
... Opponents

To
1. Neelapu Venkat Vamsi Krishna Reddy, S/o.Basaveshwar Reddy,Hindu, aged about:27years,Occ:Asst.Engineer,R/o. Q.No.B5/6,Prasakathi Colony, Jettipalem Post, Rentachanla,Guntur Dist .
2. Yerragorla Raja Gopal ,S/o.Gangi Reddy ,Hindu, aged about 26 years, Occ: Asst.Engineer, R/o.3-26, Jettipalem Post,Rentachanla Mandal,Guntur Dist .
3. Shaik Firoz Ahamad, S/o.Hussain , Muslim,aged about 27 years,Occ: R/o . Q.No.4-B5/6,Prasakathi Colony, Jettipalem Post, Rentachanla, Guntur Dist
4. Devaram Brahma Reddy, S/o. Srinivasa Reddy,Hindu, aged about 25years,Occ:Trainee,R/o.H.No.1-92, Mukundapuram Village,Mungala Post & Mandal, Nalgonda Dist

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on **30-12-2023**

Hence, you are hereby informed to appear before this court on 30-12-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

**// BY ORDER OF THE COURT //**
**J.SRINIVAS REDDY,**
ADVOCATE,
Guntur Dist.

---

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET**
**Dispute. No. 40/2019**

**Between:**
**KAPIL CHITS (KOSTA) PVT. LTD.,Macherla Branch**
Represented by its, Legal Officer.
... Disputant
A N D
Kurimeti Venkata Rathnam & Other
... Opponents

To
1. Kurimeti Venkata Rathnam, W/o. Kasaiah Late, Hindu, Aged about 65 year, Occ: Busin ess, R/o. H.No. 18-164, Lenin Nagar, Near C.P.I Stupam, Piduguralla Town & Mandal, Guntur Dist.
2. Pastam Ramesh S/o. Sammaiah, Hindu, Aged about 36 years, Occ: Asst Cook,Govt, R/o. D.No. B2/397, Hills Colony, Nagarjuna Sagar, Nalgonda Dist.
3. Manubothula Bothula Nageswara Rao, S/o.Sanjanna, Hindu, Aged about 49 years, Occ:Otakan, Area Hospital, R/o E/405, Hills Colony, Nagarjuna Sagar, Nalgonda District.
4. Pallavola Edukondalu,S/o Chenchaiah, Aged about 33 years, Occ: Genaral Helper, R/o. E1/994, Hills Colony, Nagarjuna Sagar, Nalgonda Dist.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 30-12-2023

Hence, you are hereby informed to appear before this court on 30-12-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

**// BY ORDER OF THE COURT //**
**J.SRINIVAS REDDY,**
ADVOCATE,
Guntur Dist.

---

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET**
**Dispute. No. 36/2019**

**Between:**
**KAPIL CHITS (KOSTA) PVT. LTD.,Macherla Branch**
Represented by its, Legal Officer.
... Disputant
A N D
Kasiboina Bhulakshmi & Other
... Opponents

To
1. Kasiboina Bhulakshmi W/o. Narsimha Rao, Hindu, Aged about 39 year, R/o. D.No. 11-03-18, Manchikallu (P), Rentachinthala Mandal, Guntur Dist.
2. Kasiboina Ramaiah S/o. Pullaiah, Hindu, Aged about 48 year, R/o. W/as Laskar, Bhuggavaram, Monatering Sub-Division, Macherla.
3. Korata Rama Krishna Rao, S/o. Venkateswarlu, Hindu, Aged about 50 years, W/as: Driver, No: 728424, APSRTC., Macherla Depot, Macherla.
4. Akkem Siva, S/o Subbaiah, Hindhu, Aged about 34 years, W/as. 728424, APSRTC., Macherla Depot, Macherla.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 30-12-2023

Hence, you are hereby informed to appear before this court on 30-12-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

**// BY ORDER OF THE COURT //**
**J.SRINIVAS REDDY,**
ADVOCATE,
Guntur Dist.

# జోలె పట్టిన అంగన్వాడీ అమ్మ

పిడుగురాళ్ల

ముప్పాళ్ల మండలం నార్నెపాడులో కేంద్రానికి తాళం వేస్తున్న నాయకులు

**న్యాయమైన తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు చేపట్టిన సమ్మె బుధవారానికి 9వ రోజుకు చేరింది. ఇన్ని రోజులుగా తాము పోరాడుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని, తమ విస్మరించడం ద్వారా రోడ్డుపైకి నెట్టిందని అంగన్వాడీలు ఆవేదనకు గురయ్యారు. అయినా తాము వెనక్కు తగ్గబోమని, ప్రభుత్వం దిగొచ్చే వరకూ ఉద్యమిస్తామని ఉద్ఘాటించారు. తమ పోరాటానికి మద్దతుగా నిలవాలని ప్రజల్ని కోరుతూ భిక్షాటన చేపట్టారు. పలు సమ్మె శిబిరాల వద్ద వంటావార్పు నిర్వహించి అక్కడే భోజనం చేశారు.**

మాచర్ల

సత్తెనపల్లి

**ప్రజాశక్తి-పిడుగురాళ్ల**

పట్టణంలోని ప్రధాన వీధుల్లో అంగన్వాడీలు భిక్షాటన చేపట్టారు. తమకు అనేక హామీలు ఇచ్చిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చివరికి తమ బతుకుల్ని రోడ్డు మీద పడేశారంటూ ప్రజలవద్దకెళ్లి జోలె పట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మల్లీశ్వరి మాట్లాడుతూ మహిళా సాధికారతను తామే సాధిస్తామని చెప్పే సిఎంకు అంగన్వాడీల సమస్యలు పట్టవా అని ప్రశ్నించారు. శాంతియుత్తంగా సమ్మె చేస్తుండగా ప్రభుత్వం మాత్రం కేంద్రాల తాళాలు పగలగొట్టిస్తోందని, అయినా ఒక్క గర్భిణికి అయినా, బాలింతకైన, పిల్లలకైనా ముద్ద అన్నం వండి పెట్టిన పాపాన పోలేదని విమర్శించారు. ప్రభుత్వం బేషజాలు వీడాలని, సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రూ.26 వేల కనీస వేతనం, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఎఫ్ఆర్ఎస్ యాప్‌ను రద్దు చేయాలని, సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరారు. అప్పటి వరకూ సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. సమ్మె శిబిరాన్ని ఎపిఎఫ్‌టియు న్యూ నాయకులు వి.రాంబాబు, బీసి సంఘం నాయకులు ఎడవల్లి కొండలు, కోటేశ్వరరావు, కొక్కెర కొండలు, మైనార్టీ నాయకులు సయ్యద్ ఖాసిం సైదా, శ్రీను సందర్శించి మద్దతు తెలిపారు. సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు బి.నాగేశ్వరరావు, సీతారామయ్య, షేక్ బాబు, అంగన్వాడి నాయకులు డి.శాంతమణి, హజ్రా, పద్మ సుహాసిని, సుజాత, శివరంజని, ఊర్మిళ, కవిత పాల్గొన్నారు.

**ప్రజాశక్తి - వినుకొండ**

స్థానిక నరసరావుపేట రోడ్డు సురేష్ మహల్ వద్ద సమ్మె శిబిరంలో అంగన్వాడీలు నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకుని నిరసన తెలిపారు. అంగన్వాడీల పట్ల అనుచితంగా మాట్లాడిన సినీ దర్శకులు రామ్‌గోపాల్ వర్మ వ్యాఖ్యలను ఖండిస్తూ ఆయన చిత్రపటాన్ని దహనం చేశారు. ఎఎల్ ప్రసన్నకుమారి, శారమ్మ, ఎ.ఆంజనేయులు, బి.కోటయ్య, జి.పద్మ, షేక్ మున్ని, పి.ఉమా, శంకరి, శ్రీదేవి, కృష్ణకుమారి, ప్రసూనాంబ, విజయ కుమారి పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-ముప్పాళ్ల**

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడానికి బదులు సమ్మె విచ్ఛిన్నం కోసం ప్రభుత్వం యత్నిస్తోందని, కేంద్రాల తాళాలను సచివాలయ ఉద్యోగులతో పగలగొట్టించడాన్ని తాము ఖండిస్తున్నామని సిఐటియు, రైతు, కౌలురైతు, వ్యవసాయ కార్మిక, మహిళా సంఘాల నాయకులు చెప్పారు. మండలంలోని నార్నెపాడులో ఆయా సంఘాల నాయకులు అంగన్వాడీలతో కలిసి కేంద్రాల వద్దకెళ్లారు. సచివాలయ ఉద్యోగులు తెరిచిన కేంద్రాలను మూసేయాలని డిమాండ్ చేశారు. వాటిల్లో విధులు నిర్వహిస్తున్న ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలతో మాట్లాడి వారి విధులను సచివాలయం నుండి నిర్వహించుకోవాలని, అంగన్వాడీ కేంద్రాలకు రావొద్దని కోరారు. పిల్లలెవరూ లేకుండా కేంద్రంలో కూర్చున్న సచివాలయ ఉద్యోగిని బయటకు పంపి ఆ కేంద్రానికి తాళం వేశారు. సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయకుమార్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జి.బాలకృష్ణ, ఐద్వా జిల్లా కార్యదర్శి జి.రజిని, ప్రజా సంఘాల నాయకులు టి.అమర లింగేశ్వరరావు, ఐ.శివ, సైదాఖాన్, కె.ప్రభాకర్‌రావు, ఎన్.సాంబశివరావు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-సత్తెనపల్లి**

పట్టణంలో అంగన్వాడీలంతా రెండు బృందాలుగా ఏర్పడి భిక్షాటన చేశారు. ఇటీవల అంగన్వాడి కేంద్రాలను తాళాలు పగలగొట్టి తెరిచిన సచివాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మున్సిపల్ రెవెన్యూ అధికారి అప్పారావుకు వినతిపత్రం ఇచ్చారు. యూనియన్ ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు జి.సుజాత, ఎస్.అహల్య, చాముండేశ్వరి, భవాని, ధనలక్ష్మి, అంజలి, జ్యోతి, సిఐటియు మండల కార్యదర్శి పెండ్యాల మహేష్, డివైఎఫ్ఐ నాయకులు జె.రాజకుమార్ పాల్గొన్నారు.

**ప్రజాశక్తి - చిలకలూరిపేట**

పట్టణంలోని పండరిపురంలో సిఐటియు కార్యాలయం నుండి చౌత్రా సెంటర్ మీదుగా కళా మందిర్ సెంటర్ వరకూ భిక్షాటన చేశారు. న్యాయమైన అంశాలపై పోరాడుతున్న తమకు మద్దతివ్వాలని ప్రజలను కోరగా విశేషంగా ఆదరించారు. యూనియన్ సెక్టార్ అధ్యక్ష కార్యదర్శులు జి.సావిత్రి, కె.రమాదేవి, సిఐటియు మండల కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు మాట్లాడారు. తమ సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని, ప్రభుత్వం దిగి వచ్చేదాకా సమ్మెను విరమించబోమని హెచ్చరించారు. మాటతప్పను.. మడిమ తిప్పను అని చెప్పిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పుడు మొద్దు నిద్ర నటిస్తున్నారని, ఆ మత్తును వదిలించే వరకూ పోరాడతామని ఉద్ఘాటించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎ.పద్మ, శారదా, వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ నాయకులు ఎస్.లూథర్, ఎస్.బాబు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-క్రోసూరు**

సమ్మె శిబిరాన్ని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.రవిబాబు సందర్శించి మాట్లాడారు. ప్రభుత్వంతో చర్చల సందర్భంలో డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించకుండా ముందు సమ్మె విరమించాలని చెప్పడం విడ్డూరమన్నారు. ఉమ్మడి సమస్యలతోపాటు వ్యక్తిగతంగానూ అంగన్వాడీలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారిపై రాజకీయ వేధింపులు పెరిగాయని చెప్పారు. వీటిపై ప్రభుత్వం స్పందించే వరకూ పోరాటాన్ని ఐక్యంగా ముందుకు తీసుకెళ్లాలని అంగన్వాడీలకు పిలుపునిచ్చారు.

**ప్రజాశక్తి-ఈపూరు**

స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద సమ్మె శిబిరాన్ని టిడిపి నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఆ పార్టీ నాయకులు ఆర్.జగ్గారావు మాట్లాడుతూ అంగన్వాడిలను ప్రభుత్వం వేధించడం దుర్మార్గపు చర్యన్నారు. టిడిపి అధికారం చేపట్టాక అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.హనుమంతురెడ్డి, టిడిపి నాయకులు జి.శ్రీనివాసరావు, కె.కోటేశ్వరరావు, మోషే, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

**ప్రజాశక్తి - అచ్చంపేట**

మహిళలతో పెట్టుకున్న ఏ ప్రభుత్వమూ మనుగుడ సాధించలేదని అంగన్వాడీలతో పెట్టుకున్న వైసిపి ప్రభుత్వానికీ అదేగతి పడుతుందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు అన్నారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఎఐటియుసి నాయకులు బి.శ్రీనివాసరావు, అంగన్వాడీ నాయకులు రేవతి, శ్యామల, ఇందిరా, రమాదేవి పాల్గొన్నారు.

**ప్రజాశక్తి - మాచర్ల**

పట్టణంలో ప్రధాన రహదారిపై అంగన్వాడీలు భిక్షాటన చేశారు. సమ్మె శిబిరం వద్ద వంటావార్పు నిర్వహించి అక్కడే భోజనం చేశారు. సమ్మె శిబిరాన్ని ఎస్‌టియు నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. సీనియర్ నాయకులు కె.కిషోర్ మాట్లాడుతూ కూలీలు పొలం పనులకు వెళ్తూ తమ పిల్లల్ని అంగన్వాడీ కేంద్రాల్లో ధైర్యంగా వదిలి వెళ్తుంటారని, గ్రామీణ ప్రాంతాల్లో కీలకమైన సేవలు అందిస్తున్న అంగన్వాడీల డిమాండ్లు చాలా న్యాయమైనవని, కేంద్రాల తాళాలు పగలగొట్టించే హేయమైన చర్యలను ప్రభుత్వం కట్టిపెట్టాలని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఇందిరా, కె.పద్మావతి, కోటేశ్వరి, సుందరలీల, రుక్మిణి, మహలక్ష్మీ, శివపార్వతీ, జిజి భాయ్, రహేనా, చంద్రకళ, లీలావతి, వెంకటరమణ, నాగలక్ష్మీ, రాధ, హైమావతి, ఎస్‌టియు నాయకులు డేవిడ్ విల్సన్, గంగాధర్‌బాబు, జె.బాలునాయక్, టి.రాజశేఖర్, రత్యానాయక్, కృష్ణానాయక్, భీమా గోవిందరావు, బి.అమర్‌నాథ్, ఆంజినాయక్ పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-నాదెండ్ల**

అంగన్వాడీలు ప్రదర్శనగా బయలుదేరి భిక్షాటన చేపట్టారు. అనంతరం గణపవరంలో అంగన్వాడీ కేంద్రం తాళాలు పగలగొట్టడంపై ఫిర్యాదు చేసేందుకు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు. ఎస్ఐ లేరనే కారణంతో పోలీసులు ఫిర్యాదు తీసుకోలేదు. అంగన్వాడీలకు మద్దతుగా కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ మాట్లాడారు. యూనియన్ నాయకులు సావిత్రి, రమాదేవి, రాజ్యలక్ష్మి, సుబ్బమ్మ, శ్రీలక్ష్మి, రాధా, భవాని, జ్యోతి, రాజేశ్వరి, సామ్రాజ్యం, శిరీష, రాధా రాణి పాల్గొన్నారు.

**ప్రజాశక్తి - అమరావతి**

స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సమ్మె శిబిరం నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు భిక్షాటన చేశారు. సిఐటియు మండల కార్యదర్శి బి.సూరిబాబు మాట్లాడారు.

అమరావతి

క్రోసూరు

అచ్చంపేట

నాదెండ్ల

చిలకలూరిపేట

వినుకొండ

ఈపూరు

# తాళాలు పగలగొట్టించి తమాషా చూస్తున్న ప్రభుత్వం

## సమస్య పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం : సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ

**ప్రజాశక్తి - ఫిరంగిపురం**

ఫిరంగిపురంలోని సమ్మె శిబిరాన్ని అంగన్వాడి జిల్లా గౌరవ అధ్యక్షులు వై నేతాజీ సందర్శించి సంఘీభావాన్ని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టి తమాషా చూసిందే తప్ప సమస్య పరిష్కారానికి కృషి చేయకపోవడం బాధాకరమన్నారు. అంగన్వాడీలు చేసే పనికి నాలుగు డిపార్ట్మెంట్లు ఉపయోగించి అదనపు ఖర్చు చేస్తూ అంగన్వాడీల పోరాటాన్ని అణిచివేయాలని చూడడం దుర్మార్గమన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం రూ.వెయ్యి పెంచి రూ.7వేలు పెంచినట్లు ప్రచారం చేయడం సరికాదన్నారు. అంగన్వాడీ సెంటర్ నిర్వహణకు డబ్బులు చెల్లించలేని రాష్ట్ర ప్రభుత్వం సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి కొంతమందిని వంట వండటానికి పురమాయించి వారికి రూ.250 ఇస్తామని చెప్పటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. అనంతరం అంగన్వాడీలు భిక్షాటన చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి మండల కార్యదర్శి పి రజిని, నందిని సామ్రాజ్యం, రమాదేవి నక్షత్రం, విజయ మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

దుగ్గిరాలలో

**ప్రజాశక్తి - మంగళగిరి**

అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కౌలు రైతు సంఘం అధ్యక్షులు ఎం నాగమల్లేశ్వరరావు అన్నారు. మంగళగిరి అంబేద్కర్ సెంటర్లో అంగన్వాడీల సమ్మె శిబిరాన్ని నాగమల్లేశ్వరరావు సందర్శించి మద్దతు తెలిపారు. ప్రభుత్వం అంగన్వాడీలను బెదిరిస్తే భయపడరని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి కృష్ణ, సిఐటియు పట్టణ కార్యదర్శి వై కమలాకరరావు, భవన నిర్మాణ సంఘ: నాయకులు టి శ్రీనివాసరావు, యూనియన్ నాయకులు హేమలత, తిరుపతమ్మ, రుక్మిణి, టి.జయశ్రీ తదితరులు పాల్గొన్నారు. అంగన్వాడీల సమ్మెకు కాంగ్రెస్పార్టీ జిల్లా నాయకులు టి శ్రీనివాసరావు మద్దతు తెలిపారు.

**ప్రజాశక్తి-దుగ్గిరాల**

అంగన్వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టించి ప్రభుత్వం తమ ఆత్మ అభిమానాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తుందని అంగన్వాడీలు ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులు సచివాలయ సిబ్బంది యానిమేటర్లు కలిసి మహిళలను చూడకుండా తమను మానసికంగా వేధిస్తున్నారన్నారు. తమ న్యాయమైన కోరికలు పరిష్కారమయ్యే వరకు నిరసన కార్యక్రమాలు చేపడుతూనే ఉంటామన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీలు జయ సునీత సరస్వతి నాగమణి మీనా కమలమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. సి ఐ టి యు, ఎఐటియుసి నాయకులు జెట్టి బాలరాజు, వై శివయ్య అంగన్వాడీలకు మద్దతు తెలిపారు.

ఫిరంగిపురంలో అంగన్వాడీల భిక్షాటనలో పాల్గొన్న వై.నేతాజీ

మంగళగిరిలో మద్దతు తెలిపి మాట్లాడుతున్న ఎం నాగమల్లేశ్వరరావు

## చెప్పింది చెయ్యండి సిఎం సారూ..!

### తుళ్లూరులో మానవహారంతో నిరసన

**ప్రజాశక్తి - తుళ్లూరు**

రాజధాని ప్రాంతం తుళ్లూరులో బుధవారం అంగన్వాడీలు మానవ హారంగా ఏర్పడ్డారు. రాజధాని సిఐటియు డివిజన్ అధ్యక్ష ,కార్యదర్శి ఎం రవి, ఎం భాగ్య రాజు, కెవిపిఎస్ కార్యదర్శి జె నవీన్ ప్రకాష్ మద్దతు తెలిపారు. వారు మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అంగన్వాడీలకు వేతనాలు పెంచేందుకు నిధులు లేవని ప్రభుత్వంచెప్పటం సిగ్గుచేటన్నారు. అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగల కొట్టించి అంగన్వాడీల ఆత్మ గౌరవాన్ని రాష్ట్ర ప్రభుత్వం దెబ్బ తీస్తోందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొండివైఖరి వీడి అంగన్వాడీలతో చర్చలు జరిపి,వారి న్యాయమైన కోరికలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ధర్నా కు ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు స్వర్ణలత, కరీమున్ నాయకులు అన్నామని, రజిని,కామేశ్వరి, కరుణ, తనూజ, సుజాత పాల్గొన్నారు.

## శిబిరంలోనే వంట, అక్కడే భోజనాలు

**ప్రజాశక్తి - ప్రత్తిపాడు, మేడికొండూరు**

అంగన్వాడీల సమ్మె శిబిరంలో ప్రత్తిపాడు, మేడికొండూరులో వంటావార్పుతో నిరసన తెలిపారు. ప్రత్తిపాడులో నాయకులు నగరాజ కుమారి, కుసుమ సుభాషిని, కరీమూన్ ప్రసంగించారు. మేడికొండూరులో అంగన్వాడీలకు మద్దతు తెలిపి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ, నాయకులు ఎస్ఎం భాష ప్రసంగించారు.

ప్రత్తిపాడు సమ్మె శిబిరంలో వంట చేస్తున్న అంగన్వాడీలు

మేడికొండూరు శిబిరంలో భోజనాలు చేస్తున్న అంగన్వాడీలు

## జోలే పట్టిన అంగన్వాడీలు

చేబ్రోలులో

**ప్రజాశక్తి - చేబ్రోలు**

అంగన్వాడీలు తమ సమస్యను పరిష్కరించాలని కోరుతూ చేబ్రోలు ప్రధాన కేంద్రంలో వినూత్న రీతిలో భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు చేబ్రోలు తహసీల్దార్ కార్యాలయం నుండి చేబ్రోలు ప్రధాన సెంటర్ వరకు ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అంగన్వాడీలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు నేను ఉన్నాను, నేను విన్నాను అన్న జగన్మోహన్ రెడ్డి, ఎన్నికలు ముగిసిన అంగన్వాడీల బాధలు మర్చిపోయాడనీ అన్నారు. అంగన్వాడీలపై తప్పుడు ప్రచారం మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమం లో సుమలత, శేషకుమారి, మంజుల, కోటేశ్వరమ్మ పాల్గొన్నారు.

**ప్రజాశక్తి - వట్టిచెరుకూరు, తాడికొండ, కొల్లిపర**

తొమ్మిరోజులుగా సమస్య పరిష్కరించాలని నిరసన తెలుపుతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని అంగన్వాడీలు విమర్శించారు. బుధవారం వట్టిచెరుకూరు, తాడికొండ, కొల్లిపర సమ్మె శిబిరాల వద్ద, గ్రామ మెయిన్ రోడ్డులో అంగన్వాడీలు బిక్షాట చేసి నిరసన తెలిపారు. వట్టిచెరుకూరులో నాయకులు నవరత్నమణి, తాడికొండలో రైతు సంఘం నాయకులు చింతల భాస్కరరావు, కొల్లిపరలో నిర్మల జ్యోతి ప్రసంగించారు.

కొల్లిపరలో

తాడికొండలో

వట్టిచెరుకూరులో

పెదనందిపాడులో ర్యాలీ

**ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్** :మండల కేంద్రమైన పెదనందిపాడు, కాకుమానులో అంగన్వాడీలు జోలే పట్టి బిక్షాటన చేశారు. అనంతరం గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటి యు జిల్లా నాయకులు కాకుమాను నాగేశ్వరరావు ప్రసంగించారు.

కాకుమానులో అంగన్వాడీల భిక్షాటన

తాడేపల్లిలో నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

## కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

**ప్రజాశక్తి-తాడేపల్లి**

కనీస వేతనం 26 వేలు, రిటైర్డ్ బెనిఫిట్స్, పెన్షన్ మొదలైన సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు చేస్తున్న సమ్మె తొమ్మిదో రోజుకు చేరుకుంది. తాడేపల్లి తాసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు నిరసన తెలిపారు. ఉండవల్లి సెంటర్లో భిక్షాటన చేశారు. ఉండవల్లి గ్రామంలోని సుందరయ్య చౌక్ నుంచి భిక్షటన చేస్తూ తమ సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) మంగళగిరి ప్రాజెక్ట్ గౌరవ అధ్యక్షులు వేముల దుర్గారావు, యూనియన్ నాయకులు సరళ, తబితా, కిరణ్మయ్, మాణిక్యం, శ్రీదేవి, భవాని, సుజాత, లక్ష్మి, శోభా, వరలక్ష్మి, ఫాతిమా, మాధురి తదితరులు పాల్గొన్నారు.

## 9వ రోజుకు అంగన్వాడీల సమ్మె

**ప్రజాశక్తి-తెనాలిరూరల్** :స్థానిక వి ఎస్ ఆర్ కళాశాల ఎదురుగా అంగన్వాడీలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె 9వ రోజుకు చేరుకుంది బుధవారం ధర్నా శిబిరం వద్ద నుండి అంగన్వాడీలు ర్యాలీ నిర్వహించారు. బస్సు స్టాండ్ మీదుగా కొత్త వంతెన, మున్సిపల్ కాంప్లెక్స్, గాడి బావి మీదుగా గాంధీ చౌక్ చేరుకుని బిక్షాటన చేస్తూ విరాళాలు సేకరించారు. సీఐటీయూ జిల్లా నాయకులు కొల్లిపర బాబు ప్రసాద్ మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు అలాగే ఆయాలు కోర్కెలు కు ప్రజలమద్దతు లభించిందని అన్నారు. ప్రభుత్యం వెంటనే స్పందించి వారి కోర్కెలను పరిష్కారం చేయాలని, ప్రజా ఆకాంక్ష మేరకు సమ్మెను విరమింప చేయాలని కోరారు.కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎవిఎస్ కుమారి, సిఐటియు నాయకులు హెస్సేన్ వలి, రైతు సంఘం నాయకులు ములకా శివసాంబిరెడ్డి తదితరులు ప్రసంగించారు.

## పెండింగ్ మెడికల్ బిల్లులు విడుదల చేయాలి

**ప్రజాశక్తి-గుంటూరు**

ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న మెడికల్ రీయింబర్స్ మెంట్ బిల్లులు విడుదల చేయాలని, జిజిహెచ్లో ఉద్యోగులకు వైద్య చికిత్సకు ఇహెచ్ఎస్ వార్డును కేటాయించాలని, సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలలో ప్రాధాన్యత కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు కోరారు. ఈమేరకు జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్కుమార్ను కలిసి వినతిపత్రం అందచేశారు.ఆయా సమస్యలపై సూపరింటెండెంట్ వెంటనే స్పందించి ఉద్యోగులకు సంబంధించిన మెడికల్ రీయింబర్స్మెంట్కు ప్రత్యేక డ్రైవ్ ద్వారా అన్ని క్లెయిమ్లు పూర్తిగా క్లియర్ చేస్తున్నామని, ఉద్యోగులకు నాట్కో సెంటర్లో పది గదులు రిజర్వ్ చేశామని, సూపర్స్పెషాలిటీ వైద్యసేవలలో ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎపిజిఇఎ జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా, జిల్లా కార్యదర్శి కెవిఎస్ శివారెడ్డి, నగర అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, నాగభూషణం, కనకారావు, మహిళా విభాగం అధ్యక్షురాలు యల్.పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న నాయకులు

## తెనాలి మున్సిపాల్టీకి స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ పురస్కారం

**ప్రజాశక్తి-తెనాలి** :పురపాలక సంఘానికి అత్యంత ప్రతిష్టాత్మకమైన స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ పురస్కారం 2023 లభించింది. పట్టణంలో వీధి దీపాల నిర్వహణలో, రక్షిత మంచినీటి సరఫరాకు సంబంధించి నీటి శుద్ధికి ఉపయోగించే విద్యుత్ ఆదా చేసినందుకుగాను యుఎల్బి కేటగిరిలో పురస్కారం లభించినట్టు కమిషనర్ ఎం.జస్వంతరావు తెలిపారు. రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్, ఇంధన శాఖ సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ లో బుధవారం నిర్వహించిన అభినందన సభలో మున్సిపల్ కమిషనర్ ఎం. జస్వంతరావుకు పురస్కారాన్ని అందుకున్నారు.

# ఎన్ఇపిని విద్యార్థులు ప్రతిఘటించాలి

## ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభల్లో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-గుంటూరు

పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే నూతన జాతీయ విద్యావిధానాన్ని (ఎన్ఇపి) విద్యార్థులు ప్రతిఘటించాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పేర్కొన్నారు. స్థానిక బ్రాడీపేటలోని జాషువా విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ జిల్లా 48వ మహాసభల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. బిజెపి ప్రభుత్వం ఏకపక్షంగా ఎన్ఇపిని తెచ్చిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయకపోయినా ఏపీలో అమలు చేయటం దారుణమన్నారు. ఎయిడెడ్ విద్యా సంస్థల పరిరక్షణకు ఎస్ఎఫ్ఐ చేసిన కృషిని అభినందిస్తూ రాబోయే రోజుల్లో ఉద్యమాలను మరింత ఉధృతం చేయాలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా పూర్వ కార్యదర్శి ఎన్.భావన్నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు, చదువులో ఎదురయ్యే సమస్యలపై అవగాహన పెంచుకొని, వాటి పరిష్కారానికి పోరాడాలన్నారు. పాలకుల విధానాలు విద్యను ప్రభావితం చేస్తున్నాయని, కావున వాటిని నిరంతరం తెలుసుకోవాలన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎ.అశోక్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, అందులో ముఖ్యంగా సంక్షేమ హాస్టల్స్‌లో మౌలిక వసతులు లేవని, ఇంటర్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఇవ్వట్లేదన్నారు. ఎన్ఇపిలో భాగంగా నాలుగేళ్ల డిగ్రీ విధానం వల్ల బాలికలు విద్యకు దూరం అయ్యే ప్రమాదం ఉందన్నారు. అదే విధంగా డిగ్రీలో మేజర్, మైనర్ సబ్జెక్ట్ విధానంపై ముందస్తు ప్రణాళిక లేకుండా విద్యార్థులను అయోమయానికి గురి చేస్తోందని విమర్శించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వృత్తి విద్య కోర్సుల్లో కుల, మతతత్వాలు జొప్పించాలని చూస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయటం వల్ల చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు తగ్గిపోతున్నాయన్నారు. సంక్షేమ హాస్టల్స్‌లో మౌలిక వసతులు కల్పించాలని, ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ప్రభుత్వమే అందించాలని, జీవో నెంబర్ 77ను, నాలుగేళ్ల డిగ్రీ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్ మాట్లాడుతూ నగరంలో నిర్మాణం పూర్తి అయిన కోడిగుడ్డు సత్రం హాస్టల్‌ను వెంటనే ప్రారంభించాలని, లేదంటే ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. మహాసభలో జిల్లా ఉపాధ్యక్షులు సుచరిత, ఎస్.సమీర్, సుభాష్ సహాయ కార్యదర్శులు ఈశ్వర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు బ్రాడీపేటలోని జాషువా విజ్ఞాన కేంద్రంలో మాట్లాడుతున్న కెఎస్ లక్ష్మణరావు

### ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేయండి

ప్రజాశక్తి - నరసరావుపేట

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ ఐ) రెండవ పల్నాడు జిల్లా మహాసభ నరసరావుపేట లోని పల్నాడు విజ్ఞాన కేంద్రం లో షేక్ సాబ్జి ఎమ్మెల్సీ ప్రాం గణంలో నిర్వహించారు.. జెండా వందనం చేసి, అమరవీరులకు సంతాపం తెలిపిన అనంతరం మహాసభను ప్రారం భించారు. ఈ మహాసభలో జిల్లా నూతన కార్యదర్శిగా కోట సాయికుమార్, అధ్య క్షుడిగా ఎస్.రాజు ఎన్నుకున్నారు.

ఈ కార్య క్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఉపా ధ్యక్షుడు వినోద్ మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో ఏడు నియోజకవర్గాలకు కేవలం ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు రెండు మాత్రమే ఉన్నాయని,పల్నాడు జిల్లాలో నియోజక వర్గానికి ఒక డిగ్రీ కాలేజ్, మండలానికి ప్రభుత్వ కాలేజీని నిర్మించాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి కోట సాయి కుమార్ మాట్లాడుతూ నియోజక వర్గ కేంద్రాల్లో ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఏర్పాటు చేయాలని జిల్లాలో అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ హాస్టల్లో మౌలిక సదుపాయాలు మెరుగ్గా పెంచి, మెస్ ఛార్జీలు పెంచాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయ కులు అమూల్య, రాఘవ, జ్యోతిష్, నరేంద్ర పాల్గొన్నారు.

నరసరావుపేటలో ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

మెగా చెక్కు ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే, జడ్పీ చైర్ పర్సన్ తదితరులు

## 'విదేశీ విద్యా దీవెన' కింద రూ.1.58 కోట్లు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలో జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం కింద 20 మంది విద్యార్థులకు రూ 1.58 కోట్ల మెగా చెక్కు ను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, జడ్పి చైర్ పర్సన్ తదితరులు బుధవారం ఆవిష్కరించారు. పేద విద్యార్థులకు సైతం విదేశాలలో పేరుగాంచిన యూనివర్సిటీ ల్లో ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం కల్పిస్తూ మరో వైపు సివిల్ సర్వీస్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి అత్యున్నత స్థాయి విధానపరమైన నిర్ణయాల్లో భాగస్వామి కావాలన్న విద్యార్థుల కలలసాకారానికి ఆర్థిక తోడ్పాటు నందిస్తూ 'జగనన్న విదేశీ విద్యాదీవెన' "జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం' నకు సంబంధించిన నిధులను బుధవారం తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయం నుండి కంప్యూటర్ లో బటన్ నొక్కి వారి ఖాతాల్లో నేరుగా ముఖ్యమంత్రి జమ చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో వారు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో మెయిన్స్ కు వెళ్లే వాళ్లకి రూ 1 లక్ష, ఇంటర్వ్యూ కి వెళ్లే వాళ్లకి రూ .50 వేలు ఇన్సెంటివ్ పొందారన్నారు. పల్నాడు జిల్లా నుంచి ఐదుగురు విద్యార్థులు విదేశాలకు వెళ్తున్నారన్నారు. కార్యక్రమంలో పుడా చైర్మన్ మిట్టపల్లి రమేష్, ముదిరాజు కార్పొరేషన్ చైర్మన్ స్వామి మాస్టర్ పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వినతి

ప్రజాశక్తి-అమరావతి

ఇటీవల కురిసిన మిచాంగ్ తుపాను కారణంగా మండలంలో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో అమరావతి మండల పరిధిలోని మునుగోడు, నరుకుళ్ళపాడు సచివాలయ కార్యదర్శులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల కన్వీనర్ బి.సూరిబాబు మాట్లాడుతూ అమరావతి మండల పరిధిలో వాగు పొలాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని అన్నారు. శనగ, కంది, మినుము, పత్తి, మిర్చి పంటలు వేసిన రైతులకి నష్టం జరిగిందని అన్నారు. ప్రభుత్వం దెబ్బతిన్న పంటలను అధికారులు సర్వే చేసి నష్టపోయిన రైతుల పేర్లు ఆర్బికే వద్ద లిస్ట్ పెట్టాలని, నమోదు కాని పొలాలకు రైతుల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని రైతులు సమక్షంలో చేయాలని, నష్టపోయిన కౌలు రైతుల పేర్లు నమోదు చేయాలని,ఈ-క్రాపు నమోదు కాని పంటలు కూడా పరిహారం ఇవ్వాలని అన్నారు. రబీలో వేసిన పంటలన్నీ ఈ-క్రాపులో నమోదు చేయాలని అన్నారు. నష్టపోయిన పంటలకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పెట్టుబడులు సగభాగం పరిహారాన్ని చెల్లించాలని అన్నారు. ఆహార పంటలకు రూ.20 వేలు, వాణిజ్య పంటలకు రూ.50 వేలు అందజేయాలని,ఖరీఫ్ రబీలో వేసిన పంటలకు ఉచిత పంటల బీమా ప్రకారం ప్రీమియం ప్రభుత్వం చెల్లించాలని, అన్ని పంటలకు బీమా పరిహారాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో సయ్యద్ మొహిద్దీన్ వలి, షేక్ రఫీ,బెల్లేపల్లి పౌలు తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి-మాచర్ల

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందు చేసిన వాగ్దానం మేరకు మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కార్మికుల సమస్యలను కూడ పరిష్కారం చేయాలని సిఐటియు నేత బండ్ల మహేష్ డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకపోతే ఈ నెల 26 నుండి మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు నిరవధిక సమ్మెలోకి వెళ్ళనున్నట్లు తెలిపారు. ఈ మేరకు నోటీస్‌ను మున్సిపల్ మేనేజర్ ఆంజాద్ బాషాకు అందజేశారు. కార్యక్రమంలో వర్కర్స్ యూనియన్ నాయకులు కొమెర రమణ, విజయకుమారి పాల్గొన్నారు.

మున్సిపల్ మేనేజర్‌కు నోటీస్ అందజేస్తున్న సిఐటియు నాయకులు

# రైతుల సేవలు వెలకట్టలేనివి

### మిర్చి యార్డును పరిశీలించిన అంబటి రాయుడు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

దేశాభివృద్ధిలో రైతుల సేవలు వెలకట్టలేనవి అని ప్రముఖ క్రికెటర్ అంబటి రాయుడు అన్నారు. బుధవారం ఆయన మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణతో కలిసి యార్డులో పర్యటించారు. హమాలీలు, రైతులు, ఎగుమతి, దిగుమతి వర్తక, వ్యాపారస్తులు, మార్కెట్ కమిటీ సభ్యులు ఇతర బాధ్యులతో ఆయన చర్చించారు. రైతులకు మార్కెట్ కమిటీ అందిస్తున్న సేవల పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అంబటి మాట్లాడుతూ రైతుల కోసం ప్రభుత్వాలు చేయాల్సింది ఇంకా చాలా ఉందన్నారు. మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ మాట్లాడుతూ క్రికెట్ లో దేశానికి ప్రాతినిధ్యం వహించిన అంబటి రాయుడు మన జిల్లా వాసే కావటం గర్వ కారణం అన్నారు. రాజకీయాలకతీతంగా ఆయన రైతులు ఇతర వర్గాలతో మమేకమై ప్రజల సాధక, బాధలు తెలుసుకుంటున్నారని వివరించారు. యార్డులో పర్యటించి రైతులు, వ్యాపారస్తులు, ముఠా కార్మికులను కలిసి మిర్చి పంటకు సంబంధించి దిగుబడులు,వ్యయాలు, నాణ్యత, పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు అప్పిరెడ్డి, నారాయణరావు, సాంబిరెడ్డి, వైస్ చైర్మన్ సుభానీ, పాలకవర్గ సభ్యులు ఇంద్ర,శ్రీనివాసరావు, సాంబిరెడ్డి,సతీష్, సీతారామ్ దాస్, ఖాజా మొహిద్దీన్, నాగేశ్వరరావు, నరేంద్ర పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న అంబటి రాయుడు

## ఎల్ఐసి వార్షికోత్సవ వేడుక

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఎల్ఐసి ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (సిఐటియు అను బంధ సంస్థ) 21వ ఏడాది లోకి అడుగుపెట్టిన సందర్భంగా స్థానిక ఎన్ఆర్‌టిసెంటర్‌లోని ఎల్ఐసి కార్యాలయంలో బుధవారం ఘనంగా వేడుకలు నిర్వ హించారు. ఈ సందర్భంగా స్వీట్లు పంచు కున్నారు. యూనియన్ చిలకలూరి పేట అధ్యక్షులు చేవూరి కృష్ణమూర్తి మాట్లాడుతూ ఏజెంట్ల సమస్యలను పరిష్కరించు కుంటు ఎన్నో హక్కులను సాధించుకున్నా మన్నారు. మరో ముఖ్య అతిథి మచిలీపట్నం డివిజన్ జాయింట్ సెక్రటరీ గ్రంధి వీరయ్య మాట్లాడుతూ ఏజెంట్లకు మూడు లక్షలుగా ఉన్న గ్రా డ్యుటీని ఉద్యమాల ద్వారా ఐదు లక్షల రూపాయ లకు పెంచు కో గలిగామన్నారు. కార్యక్ర మంలో సెక్రటరీ సూర బోయిన వీర బ్రహ్మం, కోశాధికారి నల్లపనేని సాంబశివరావు పాల్గొన్నారు..

## వాగ్దేవి డిగ్రీ కళాశాలలోరేపు మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఈ నెల 22న స్థానిక పల్నాడు రోడ్డులోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు వాగ్దేవి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ రాయల శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని అరండల్ పేటలో గల వాగ్దేవి ఇంటర్మీడియట్ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటర్, ఐటిఐ, డిప్లమో, డిగ్రీ చివరి ఏడాది చదువు తున్న విద్యార్థులు సైతం పాల్గొనవచ్చని చెప్పారు. మొత్తం 10 ప్రముఖ కంపెనీలలో 900 పైగా ఉద్యోగ అవకాశాలు ఉన్నా యని, ఆసక్తి ఉన్న యువత తమ కళాశాలలో 9 గంటల నుండి పేరును రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కపిలవాయి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాయల శ్రీనివాసరావు

# రాజధానిలో ఇసుక అక్రమ రవాణా

## తహశీల్దార్‌కు బోరుపాలెం, అబ్బరాజుపాలెం గ్రామస్తుల ఫిర్యాదు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతిలో ఇసుక అక్రమ రవాణా యధేచ్ఛగా సాగుతోంది. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా సాగుతుంటే నిద్రావస్థలో ఉన్న అధికార యంత్రాంగం ఎట్టకేలకు బోరుపాలెం, అబ్బరాజుపాలెం గ్రామస్తుల ఫిర్యాదుతో చర్యలకు ఉపక్రమించింది. చాలా కాలంగా బోరుపాలెం, అబ్బరాజుపాలెం, ఉద్దండ రాయుని పాలెం,లింగాయపాలెం నుంచి ఇసుక అక్రమ రవాణా సాగుతోంది. ఈ వ్యవహారంపై బోరుపాలెం,అబ్బరాజుపాలెం గ్రామస్తులు తహశీల్దార్ కల్యాణికి ఫిర్యాదు చేయడంతో ఆమె బుధవారం విఆర్వోలతో కలిసి ఇసుక రీచ్ లను పరిశీలించారు. మైనింగ్,ఇరిగేషన్,పోలీసులకు సమాచారం అందించారు. ఇసుక తరలి పోకుండా చూడాలని వీఆర్వో, విఆర్ఎ లను ఆదేశించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, ఇసుక అక్రమ రవాణా విషయం తమ దృష్టికి వచ్చిందని,బోరుపాలెం, అబ్బరాజు పాలెం గ్రామస్తులు కూడా ఫిర్యాదు చేశారని చెప్పారు. ఇసుక తరలింపుకు అనుమతులు కోరుతూ సికెసి అనే ప్రాజెక్టు ప్రతినిధులు మైనింగ్ అధికారులకు దరఖాస్తు చేసుకున్నారని,ఈ విషయమై మైనింగ్ శాఖ పలు శాఖల అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగిందని చెప్పారు.ఇసుక తరలింపుకు అనుమతులు అనే అంశం పై జాయింట్ కమిటీ పరిశీలించి తగు చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

మైనింగ్ అధికారులు రానందున మరోసారి ఇసుక రీచ్ లను పరిశీలించడం జరుగుతుందని చెప్పారు. జెపి కంపెనీ పేరుతో ఇసుక అక్రమ తరలింపు గురించి అడుగగా, జెపి కంపెనీకి అనుమతులు రద్దు అయినట్లుగా ఉందని, పరిశీలించి చెబుతానని మైనింగ్ డిడి చెప్పారని ఆమె అన్నారు. జేపీ కంపెనీ బిల్లు లతో కొన్ని రోజులు లారీల ద్వారా ఇసుక తరలించారని తమ దృష్టికి కూడా వచ్చినట్లు చెప్పారు. ఈ ప్రాంతం చాలా సున్నితమైందని, బోరుపాలెం, అబ్బురాజు పాలెం,రాయపూడి, ఉద్దండరాయుని పాలెంలో ఇసుక అక్రమంగా తరలిస్తున్నారని ఫిర్యాదులు రావడంతో ఎక్కడెక్కడ ఇసుక చోరీ జరుగుతుందో మైనింగ్, పోలీసులకు కూడా ఫోన్ ద్వారా సమాచారం అందించామన్నారు. ఇసుక అక్రమ తవ్వకాలపై జిల్లా మైనింగ్ డీడీ దృష్టికి తీసుకెళ్లగా ఇసుక తరలింపుకు సంబంధించి ఎవరికీ అనుమతులు లేవని చెప్పారని ఆమె అన్నారు. జేపీ కంపెనీ పాత బిల్లులపై ఇసుక ఎలా తరలించారు అనే విషయం పై విచారణ జరుపుతామని చెప్పారు. వందలాది వాహనాలలో ఇసుక అక్రమంగా తరలిస్తుంటే పోలీసులు మొక్కుబడిగా ఒకటో రెండో ట్రాక్టర్లను పట్టుకుంటు న్నారని అనగా ఈ విషయమై సిఐ ఆనందరావుతో మాట్లాడటం జరిగిందని,ఇసుక తరలించే వారిపై వారిపై తగు చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగిందన్నారు.

ఇసుక రీచ్‌లను పరిశీలిస్తున్న తహశీల్దార్ కల్యాణి, వీఆర్వోలు

## 'రైతులను అపహాస్యం చేసేలా పరిహారం'

ప్రజాశక్తి-తెనాలి

మిచాంగ్ తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారం వారిని అపహాస్యం చేసేలా ఉందని ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి అన్నారు. బుధవారం రైతులను పరామర్శించిన ఆయన మాట్లాడుతూ ఎకరానికి రూ.6,800 పరిహారంగా ప్రభుత్వం ప్రకటించిందని, అది కనీసం హార్వెస్టింగ్ ఖర్చులకు కూడా చాలదన్నారు, వరికి ఎకరానికి రూ.25 వేలు, వాణిజ్య పంటలకు రూ.50 వేల చొప్పున ప్రకటించాలన్నారు. ఆయా డిమాండ్లతో గ్రామ, వార్డు సచివాలయాల్లో 21,22 తేదీల్లో వినతి పత్రాలు సమర్పించాలని పిలుపు నిచ్చారు.

## చిగురు బాలల ఆశ్రమంలో సెమీక్రిస్మస్

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లిలోని అమ రావతి కరకట్ట మీద ఉన్న చిగురు బాలల ఆశ్రమంలో సెమీ క్రిస్మస్ వేడు కలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సంద ర్భంగా రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ జె రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రపం చంలోనే అందరూ ఆనందంతో జరుపుకునే పండుగ క్రిస్టమస్ పండుగ అన్నారు. అనంతరం క్రిస్టమస్ కేక్ ని కట్ చేసి అందరికి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో హైదరాబాద్ ప్రావిన్స్ ప్రోవి న్సియల్ ఫాదర్ శాంతియాగో, నవజీవన్ బాల భవన్ ఎగ్జిక్యూటివ్ డైరె క్టర్ ఫాదర్ ఎన్.రత్నకుమార్, అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ జోసెఫ్ తంబీ, ఎడ్యుకేషన్ డైరెక్టర్ అంతయ్య, ఫాదర్ కిరణ్, ఫాదర్ నిరిక్షన్ పాల్గొన్నారు.

**ఎన్‌జిఒ అసోసియేషన్ ఆధ్వర్యంలో..**

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న పాస్టర్ శ్రీనివాసరావు

స్థానిక ఏపి ఎన్‌జిఒ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్య్ర కమంలో గుంటూరు, పరిసర ప్రాంతాల్లో పని చేస్తున్న గెజిటెడ్, నాన్‌గెజిటెడ్, సచివాలయ, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. సంఘం జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి శెట్టిపల్లి సతీష్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్.నాగూర్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మహిళా విభాగం నాయకులు ఎం.రాధా రాణి, కె.లక్ష్మీ రమ్య, రోజ్‌రాణి, కె.శివ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

**నెహ్రూనికేతన్‌లో..**

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక బోస్‌రోడ్ లోని నెహ్రూ నికేతన్ ఇంగ్లీష్ మీడి యం స్కూల్ లో సెమీ క్రిస్మ స్ వేడుకలు నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టు కున్నాయి. కార్యక్రమంలో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ డి.మురళి కాంత్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గీతాకాంత్ పాల్గొన్నారు.

## ఏ పబ్లిక్ పరీక్షకైనా దూరవిద్య డిగ్రీలు చెల్లుతాయి

ప్రజాశక్తి - ఎఎన్‌యు

మాట్లాడుతున్న వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లోని సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో బుధవారం అకడమిక్, కేలండర్ ఇయర్ 2022, 2023 విద్యార్థులకు ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ పై ఓరి యంటేషన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి దూరవిద్య కేంద్రం డైరెక్టర్ బట్టు నాగరాజు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ మాట్లాడుతూ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసిన దూరవిద్యా కేంద్రం 2003 నుంచి ఇప్పటివరకు దినదినాభివృద్ధి చెందుతూ ఎంతోమంది విద్యార్థులకు డిగ్రీలను అందించిందని అన్నారు. ఏ పబ్లిక్ పరీక్షకైనా దూరవిద్య డిగ్రీలు చెల్లుబాటు అవుతాయని స్పష్టం చేశారు. చాలామంది ఐఎఎస్, ఐపీఎస్, గ్రూప్ 1, గ్రూప్ 2, పోటీ పరీక్షలకు దూర విద్యలో చేసిన డిగ్రీలను ప్రామాణికంగా పెట్టు కున్నట్లు వివరించారు. గతంలో ఏడాదికి జరిగే పరీ క్షలు విధానం ఉండేదని నేడు యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ (యూజీసీ) ఆధ్వర్యంలో సెమిస్టర్ విధా నాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం న్యాక్ రీ అక్రిడేషన్ కు వెళ్లనుందని ఈ క్రమంలో విద్యార్థుల సహకారం కూడా అవసరమన్నారు. గౌరవఅతిథి రెక్టార్ ప్రొఫెసర్ పి.వంప్రసాద్‌మూర్తి మాట్లాడుతూ విశ్వ విద్యాలయం ఏ డబల్ ప్లస్ ర్యాంకును పొందే విధంగా వీసీ కృషి చేస్తున్నారని, అందుకు విద్యార్థుల ఫీడ్ బ్యాక్ కూడా అవసరమన్నారు.

దూరవిద్య కేంద్రం డైరెక్టర్ డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ దూరవిద్యలో త్వరలో ఆన్లైన్ క్లాసులు విధానం కూడా అమల్లోకి వస్తుందని అన్నారు. రిజిస్ట్రార్ ప్రొపె.సర్ బి. కరుణ, దూరవిద్య కేంద్రం పరీక్షల కోఆర్డినేటర్ డాక్టర్ కె .సోమశేఖర్, యూనివర్సిటీ న్యాక్ కోఆర్డినేటర్ ప్రొపె.సర్ సంధ్య కోల్, తక్షశిల ఐఎఎస్ అకాడమీ సీఎండి దుర్గాప్రసాద్ తదితరులు మాట్లాడారు.

## వైసిపి మంగళగిరి పట్టణ అధ్యక్షుడిగా మునగాల మల్లేశ్వరరావు

### కొద్ది రోజులకే తిరిగి నియామకం

ప్రజాశక్తి-మంగళగిరి

ఆళ్ల రామకష్ణారెడ్డి (ఆర్కే) ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయటం, అదే రోజు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త (ఇంచార్జ్) గా గంజి చిరంజీవిని నియమించిన విషయం విదితమే. అప్పటి నుంచి మంగళగిరిలో జరిగే రాజకీయ పరిణామాలు ఆశక్తికరంగా మారుతున్నాయి. చిరంజీవి తన మార్క్ రాజకీయం మొదలు పెట్టారు. గతంలో వైసిపి మంగళగిరి పట్టణ అధ్యక్షుడిగా పని చేసిన మునగాల మల్లేశ్వరరావును తిరిగి అదే పదవిలో నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ నియామక పత్రాన్ని బుధవారం చిరంజీవి చేతుల మీదుగా ఆయన నివాసంలో మల్లేశ్వరరావుకు అందజేశారు. ఇందుకు ధన్యవాదాలు తెలుపుతూ, చిరంజీవి ఇంచార్జ్ గా నియమితులైన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ మునగాల మల్లేశ్వరరావు మార్కెట్ యార్డు చైర్పర్సన్ మునగాల భాగ్యలక్ష్మి దంపతులు చిరంజీవికి పూల బొకే అందజేసి శాలువా తో సత్కరించారు.

సుదీర్ఘకాలం నుండి మునగాల మల్లేశ్వరరావు వైసిపి మంగళగిరి పట్టణ అధ్యక్షుడిగా పనిచేస్తూ వచ్చారు. ఆయన స్థానంలో వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడిగా పని చేసిన రాజేష్ ను ఇటీవల ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి సిఫారసుతో అధిష్టానం మంగళగిరి పట్టణ వైసిపి అధ్యక్షుడిగా నియమించింది. ఈ పరిణామం ఆయనను కొంత మనస్థాపానికి గురి చేసింది. ఎమ్మెల్యే ఆర్కే మంగళగిరి నుంచి తప్పుకోవడం చిరంజీవికి వైసిపి ఇన్‌ఛార్జిగా బాధ్యతలు కట్టబెట్టిన నేపథ్యంలో మల్లేశ్వరరావును తిరిగి వైసిపి అధ్యక్షుడిగా నియమించారు.

## ముగిసిన విద్యుత్ పొదుపు వారోత్సవాలు

ప్రజాశక్తి-తెనాలి

విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోందని, దానిని తగ్గించి పొదుపు చేయాలని విద్యుత్ ఈఈ వివి చిరంజీవి చెప్పారు. ఈ నెల 14 నుంచి నిర్వహించిన విద్యుత్ పొదుపు వారోత్సవాలు బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఈఈ మాట్లాడారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ అబ్దుల్ హలీం

## ఘనంగా వికలాంగుల దినోత్సవం

ప్రజాశక్తి - మేడికొండూరు

మండల కేంద్రమైన మేడికొండూరు భవిత స్కూల్ లో మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. దివ్యాంగులకు ప్రభుత్వం ద్వారా అందించే సౌకర్యాలు ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని మండల విద్యాశాఖ అధికారి షేక్ అబ్దుల్ హలీం ఉన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ట్యాబ్‌లు, ఎమ్మార్ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భవిత స్కూలు అధ్యాపకులు బి.సుబ్బారావు, ఎస్.గణేష్ పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-మంగళగిరి

రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ ఆధ్వర్యంలో రేవేంద్రపాడులోని తల్లీ కూతుళ్ళకు మేడ రాధా, సముద్రంకు ప్రతినెలా నిత్యావసర సరుకులు అందజేస్తున్న మాదిరిగే ఈ నెల సరుకులు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా కోఆర్డినేటర్ కె.స్వాతి, నియోజకవర్గ అధ్యక్షులు యు.శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ టి. కిరణ్, యువజన అధ్యక్షులు ఎ.శివాజీ, పట్టణ అధ్యక్షులు ఎం.సత్య నారాయణ, జి.జయలక్ష్మి,నియోజకవర్గ అధ్యక్షురాలు మధు, నాగదుర్గ, డి.సునీత, గుంటూరు పట్టణ అధ్యక్షులు కె. విజయభాస్కర్, మధు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న కత్తెర సురేష్ కుమార్

## సామాజిక సేవా భావం కలిగిన నాగరాజు

ప్రజాశక్తి-తెనాలి

కుల,మతాలకు అతీతంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సుద్ధపల్లి నాగరాజు అభినందనీయులని వైసిపి రాష్ట్ర నాయకులు, హార్వెస్ట్ ఇండియా సంస్థ అధినేత డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ అన్నారు. మాస్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, సేవా రత్న సుద్ధపల్లి నాగరాజు పుట్టినరోజు సందర్భంగా చెంచుపేటలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ వైఎస్సార్ దళిత సేవా సంఘం ద్వారా వివిధ కార్యక్రమాలు చేపట్టి అనేకమందిని ఆయన ఆదుకుంటున్నారని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. నాగరాజు జన్మదిన కేకును సురేష్ కుమార్, అతిథులు కట్ చేశారు. నాగరాజు మాట్లాడుతూ ప్రజల మిత్రులు, శ్రేయోభిలాషుల సహకారంతోనే తాను ఎదిగానని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ కత్తెర డేవిడ్ యశ్వంత్, అత్తోట చంటి, ఎ శరత్, హరిదాసు గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## 5న ఓటర్ల తుది జాబితా

**ప్రజాశక్తి-గుంటూరు :**ఎస్ఎస్ఆర్-2024 డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా తరువాత వచ్చిన అన్ని రకాల క్లెయిమ్‌లను పరిష్కరించి స్వచ్ఛమైన తుది ఓటర్ల జాబితాను జనవరి 5వ తేదిన ప్రచురించడం జరుగుతుందని సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో జేసీ రాజకుమారి, నగర కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలిశర్మ, డిఆర్ఒ కె.చంద్రశేఖర్‌రావుతో కలిసి ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆప్ నాయకులు డాక్టర్ టి. సేవా కుమార్, బిఎస్‌పి నాయకులు సిహెచ్.వాసు, బిజెపి నాయకులు ఆర్.వెంకటభాస్కరరావు, కాంగ్రెస్ నాయకులు బి.సునీల్, టిడిపి నాయకులు కె.శివరామయ్య పాల్గొన్నారు. సమావేశంలో ఈఆర్వోలు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎ. రవిందరరావు, లక్ష్మీకుమారి, ఆర్డీవో శ్రీకర్, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె.లక్ష్మీ శివజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన జట్టుతో కాలేజి ప్రిన్సిపాల్ తదితరులు

## ఎఎన్‌యు వాలీబాల్ జట్టు ఎంపిక

**ప్రజాశక్తి-గుంటూరు**

టిజెపియస్ కళాశాలలో గత మూడు రోజులుగా నిర్వహించిన ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ అంతర కళాశాల (పురుషుల)ల వాలీబాల్ పోటీలలో ప్రతిభ చూపిన వారిని యూనివర్సిటీ జట్టుకు ఎంపిక చేశారు. టిజెపియస్ నుండి పి.వెంకయ్య, కృష్ణ వేణి డిగ్రీ కళాశాల నుండి ఉమా మహేశ్వరరావు, ఐ.కళ్యాణ్‌కుమార్, కె. నవీన్ బాబు, టి.ఆర్.ఆర్. డిగ్రీ కళాశాల నుండి మధుబాబు, సి. హెచ్. కోటి, బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల నుండి యమ్.బ్రహ్మసాయికుమార్, బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నుండి డి.బాలిరెడ్డి, హిందూ కళాశాల నుండి యన్.వంశీ, ఆర్‌విఆర్‌జెసి కళాశాల నుండి బి. సాయికుమార్, పియన్‌సిఏ కళాశాల నుండి వి.మణికంఠ, నాగార్జున యూనివర్సిటీ వ్యాయామ కళాశాల నుండి జి.జగన్నాధం ఉన్నారు. ఎంపికైన వారు కర్ణాటకలోని పిఇయస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈనెల 22 నుండి 25 వరకు జరిగే సౌత్ జోన్ పోటీల్లో పాల్గొంటుంది. జట్టు మేనేజర్‌గా టిజెపియస్. వ్యాయామ అధ్యాపకులు ఆర్.శివాజీ, కోచ్‌గా యన్. శ్రీనివాసరావు ఎంపికయ్యారు. ఆయా విద్యార్థులకు యూనివర్సిటీ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ పి.జాన్సన్, టిజెపియస్ సెక్రటరీ, కరెస్పాండెంట్ కె.వి.బ్రహ్మం, ప్రిన్సిపాల్ ఏబిపి. మనోహర్ అభినందనలు తెలిపారు.

## విజ్ఞాన్ వర్సిటీతో టిఎస్ఎస్‌సి ఒప్పందం

**ప్రజాశక్తి-గుంటూరు**

వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీతో న్యూఢిల్లీలోని టీఎస్ఎస్‌సీ (టెలికాం సెక్టార్ స్కిల్ కౌన్సిల్) అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని బుధవారం వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. బుధవారం టిఎస్ఎస్‌సి కౌన్సిల్ సీఈవో అరవింద్‌బాలి, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. అనంతరం వివిధ విభాగాల డీన్లు, అధిపతులతో అరవింద్ మాట్లాడారు. ప్రపంచ దేశాలకు భారతదేశం స్కిల్ క్యాపిటల్‌గా మారబోతుందని, యువత నైపుణ్యాలను అభివృద్ధి చేసి టెలికాం సెక్టార్‌లో ఉపాధి చూపించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అంతేకాకుండా ఇండస్ట్రీ 4.0, వెబ్ 3.0, 5జీ నెట్‌వర్క్, ఐవోటీ, డ్రోన్స్, ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ వంటి కొత్త టెక్నాలజీల్లో యువతకు నైపుణ్యాభివద్ధి కార్యక్రమాలను నిర్వహించి డిజిటల్ ఇండియాగా మార్చబోతున్నామన్నారు. టెలికాం రంగం, డిజిటల్ టెక్నాలజీలో ప్రత్యేక శిక్షణ ద్వారా పరిశ్రమలకు అవసరమైన టెక్నాలజీలను విద్యార్థులకు అందించడం ద్వారా ఇండస్ట్రీ డిమాండ్‌ను తగ్గించవచ్చువచ్చన్నారు. నైపుణ్యాభివద్ధితోనే జీవితంలో మంచి ఉపాధిని, ఉన్నత స్థానాలను పొందగలరన్నారు. కార్యక్రమంలో ఆయ విభాగాల డీన్లు తదితరులు పాల్గొన్నారు.

ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న అరబింద్‌బాలి, వీసీ నాగభూషణ్

## చలపతిలో ఉచిత మెగా వైద్యశిబిరం

**ప్రజాశక్తి-గుంటూరు**

లాంలోని చలపతి ఇంజినీరింగ్ కాలేజిలో బుధవారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం.చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని సూచించారు. దంత పరీక్షలు, కంటి పరీక్షలు, గైనిక్ పరీక్షలు, హెయిర్‌ఫాల్, కాస్మోటిక్ అండ్ ప్లాస్టిక్ సర్జరీ పరీక్షలు నిర్వహించారు. గుంటూరుకు చెందిన రిత్విక సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్, సింగమ్ హెల్త్‌కేర్, హాసిని హాస్పిటల్, జాబిల్లి హెల్త్‌కేర్, అగ్రత డెంటల్ హాస్పిటల్స్‌కు చెందిన వైద్యులు పాల్గొని విద్యార్థులు, అధ్యాపకులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇటువంటి వైద్యశిబిరాలు భవిష్యత్‌లో మరిన్ని నిర్వహిస్తామని కళాశాల చైర్మన్ వై.వి.ఆంజనేయులు, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ వై.సుజిత్‌కుమార్ పేర్కొన్నారు.

# మందులపై జిఎస్‌టి పూర్తిగా ఎత్తివేయాలి : ఎమ్మెల్సీ కెఎస్

**ప్రజాశక్తి-గుంటూరు**

హాజరైన మెడికల్ రిప్రజెంటేటివ్‌లు

మాట్లాడుతున్న కెఎస్ లక్ష్మణరావు

కేంద్ర ప్రభుత్వం ప్రజలందరూ ఉపయోగించే మందులు, వైద్య పరికరాలపై జిఎస్‌టిని పూర్తిగా ఎత్తివేయాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ బుధవారం దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా కలెక్టరేట్ ఎదుట ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో లక్ష్మణరావు పాల్గొని సమ్మెకు సంఘీభావం తెలిపారు. మెడికల్ రిప్రజెంటేటివ్‌ల సమస్యలతో ప్రజలందరికి సంబంధించిన డిమాండ్స్‌తో సమ్మె చేయటం అభినందనీయమన్నారు. యూనియన్ ప్రతిపాదించిన న్యాయమైన డిమాండ్స్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని లక్ష్మణరావు కోరారు. విద్యా వైద్యం రెండు ప్రభుత్వ బాధ్యతని నోబుల్ బహుమతి గ్రహీత అమర్త్యసేన్ చెప్పారని, కానీ కేంద్రం జిడిపిలో 1.5 శాతమే కేటాయించిందన్నారు. దానికి 5 శాతానికి పెంచాల్సిన అవసరం ఉందన్నారు. విలాస వస్తువులపై 5శాతం జిఎస్‌టి విధించిన కేంద్రం పేదలు, ప్రజలు ఎక్కువగా వినియోగించే మందులపై 12శాతం, 18 శాతం, 24 శాతం విధించటం అన్యాయమన్నారు. ఐఎంఎ అధ్యక్షులు నూతక్కి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ మెడికల్ రిప్రజెంటేటివ్‌లపై విపరీతమైన సేల్స్ ప్రెజర్ పెట్టడం సరికాదని అన్నారు. వారికున్న సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయ్ చట్టాన్ని కంపెనీలు పూర్తిగా అమలు చేసి వారికి ఉపశమనం కలిగించాలని కోరారు. మెడికల్ రిప్రజెంటేటివ్‌లకు ఖచ్చితమైన పని విధానాన్ని అమలు చేయడం వలన వారికి కొంతమేరకు పని ఒత్తిడి తగ్గుతుందని చెప్పారు. మెడికల్ రిప్రజెంటేటివ్ జిల్లా సెక్రెటరీ షేక్ అబ్దుల్ సలీం దేశవ్యాప్తంగా 3 లక్షల మందికి పైగా మెడికల్ రిప్రజెంటేటివ్స్ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఈ రోజు సమ్మెలో పాల్గొన్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలనుకున్న లేబర్ కోడ్స్ మందుల కంపెనీల యాజమాన్యాలకు ఉపయోగపడేవిగా ఉన్నాయని, కార్మిక వర్గానికి నష్టం చేకూరుస్తున్నాయని, తక్షణమే వాటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ రిప్రజెంటేటివ్స్‌లకు కనీస వేతనం రూ.26వేలు అమలయ్యేలా చూడాలన్నారు. సమ్మెకు ఆలిండియా ఫెడరేషన్ నాయకులూ జి. శ్రీనివాసరావు, జిల్లా ప్రెసిడెంట్ సిహెచ్ ఫణీంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు జి.అనిల్‌కుమార్ వి.శశిధర్, జిల్లా జాయింట్ సెక్రెటరీ మల్లికార్జునరావు, ఏపీ ఎంఎస్ఆర్‌యు రాష్ట్ర కమిటీ సభ్యులు వై. సుబ్బారావు ఎం హనుమంతరావు ప్రసంగించారు.

# ఉద్యోగ భద్రత కోసం సమ్మె సైరన్

**సమగ్ర శిక్షా అభియాన్‌లో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలి : జెఎసి**

మద్దతుగా మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయ నాయక్

**ప్రజాశక్తి-పల్నాడు జిల్లా :**ఏళ్ల తరబడి సాధారణ వేతనాలు తీసుకుంటూ విద్యా శాఖకు సంబంధించి కీలకంగా పనిచేస్తున్న సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఇచ్చిన హామీలో భాగంగా పర్మినెంట్ చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఏంజెల్ టాకీస్ ధర్నా చౌక్ వద్ద బుధవారం నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ విద్యాశాఖ పరిధిలో పని చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించ కుండా రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, పిఆర్సి అమలు చేయకుండా నెలలు తరబడి వేతనాలు ఇవ్వకుండా ఆఫ్ టైం స్కేల్ పై జీవోలు మీద జీవోలు ఇచ్చి అమలు చేయకుండా ఇబ్బంది లు పెడుతున్నారని మండిపడ్డారు. ఉద్యోగుల మధ్య విభేదాలు సృష్టించే విధానాలు అమలు చేస్తున్నారని, ఉద్యోగ సంఘాలతో మాట్లాడి సమస్యలు పరిష్కరించే సంప్రదాయాన్ని గాలికి వదిలేసారని ఆవేదన వ్యక్తం చేశారు. సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి పర్మినెంట్ చేయాలని అందరికీ హెచ్ఆర్ పాలసీ కారుణ్య నియామకాలు సమాన పనికి సమాన వేతనం హెచ్ఆర్‌ఏ, డిఏ అమలుచేసి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రూ 10 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పించాలని, సామాజిక భద్రత ఈపీఎఫ్,ఈఎస్ఐ, అమలు చేయాలని పదవి విరమణ 62 ఏళ్లకు పెంచాలని వేతనంతో కూడిన మెడికల్ సెలవులు మంజూరు చేయాలని హెల్త్ స్కీమ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమ్మెకు సంఘీభావం తెలిపిన సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయ నాయక్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు సమ్మెకు సిఐటియు పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ప్రభుత్వాన్ని పలుమార్లు సమస్యలు పరిష్కరించాలని కోరినా పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో ఉద్యోగులు పి రామకృష్ణ, పి సాంబ శివరావు, షేక్ అబ్దుల్ సత్తార్, లింగయ్య , సుభాని పాల్గొన్నారు.

బెలూన్లు ఎగురవేసి క్రీడలను ప్రారంభిస్తున్న మాధవీలత

## పాలిటెక్నిక్ స్పోర్ట్స్‌మీట్ ప్రారంభం

**ప్రజాశక్తి-గుంటూరు :** నల్లపాడులోని ఎంబిటిఎస్ పాలిటెక్నిక్ కాలేజిలో రెండ్రోజులపాటు నిర్వహించనున్న ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ బుధవారం ప్రారంభమైంది. క్రీడల ప్రారంభోత్సవానికి వెంకటరామ పౌల్ట్రీస్ ప్రైవేటు లిమిటెడ్ డైరెక్టర్ యం.మాధవీలత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత జ్యోతి వెలిగించి, బెలూన్లు ఎగురవేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు ఆత్మ విశ్వాసాన్ని పెంచుకోవ టానికి దోహదం చేస్తాయని, గెలుపు ఓటముల్ని ఒకే విధంగా స్వీకరిం చాలని అన్నారు. ప్రిన్సిపాల్ టి.శేఖర్ మాట్లాడుతూ విద్యతోపాటు, ఆటల కూ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మొదటి రోజు కబడ్డీ, వాలీబాల్, బాల్ బాడ్మింటన్, షటిల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 21 కాలేజిల నుండి 421 మంది విద్యార్థులు హాజరయ్యారు.

## సౌత్‌జోన్ పోటీలకు వర్సిటీ మహిళా జట్టు ఎంపిక

**ప్రజాశక్తి-గుంటూరు :** లాంలోని చలపతి ఫార్మసీ కాలేజిలో నిర్వహించిన ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ అంతర్ కళాశాలల మహిళల చదరంగం పోటీలలో ఆరుగురు విద్యార్థులతో ఈనెల 26-29 తేదీల్లో చెన్నైలో జరిగే సౌత్‌జోన్ పోటీలకు ఏఎన్‌యు జట్టును ఎంపిక చేశారు. పోటీల ముంగింపు సందర్భంగా చలపతి విద్యా సంస్థల అధినేత వై.వి.ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడల ద్వారా కూడా ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చన్నారు. క్రీడలు, వ్యాయామం, ధ్యానం ప్రతిరోజూ క్రమం తప్పకుండా చేస్తే ఏకాగ్రత పెరిగుతుందని, మానసిక ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయన్నారు. సౌత్‌జోన్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను వై.వి.ఆంజనేయులు, ప్రిన్సిపాల్ నాదెండ్ల రామారావు అభినందించారు.

ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్ తదితరులు

## గుంటూరు రైల్వే డివిజన్‌కు ఇంధన సంరక్షణలో అవార్డులు

**ప్రజాశక్తి-గుంటూరు :** రైల్వే కార్యాలయ భవనాల విభాగంలో ఇంధన సంరక్షణ, శక్తి సామర్థ్యంలో సాధించిన విజయాలకు గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎనర్జీ కమిషన్ మిషన్, ఎపి ప్రభుత్వం, బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీకి చెందిన ఎస్‌డిఎ రజత పతకాన్ని గుంటూరు డిఆర్ఎం కార్యాలయానికి అందచేసింది. బుధవారం ఈ అవార్డులను డిఆర్ఎం ఎం.రామకృష్ణ విజయవాడల జరిగిన కార్యక్రమంలో అందు కున్నారు. అదే విధంగా రైల్వే స్టేషన్ భవనాల విభాగంలో టిఎస్ఆర్ ఇడిసిఐ, తెలంగాణ ప్రభుత్వం, నల్గొండ రైల్వే స్టేషన్‌కు గోల్డ్ కేటగిరీ అవార్డును అంద చేసింది. అడిషనల్ డివిజనల్ రైల్వే మేనేజర్ ఆర్.శ్రీనివాస్ తదితరులు హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో అవార్డును అందుకున్నారు.

అవార్డు అందుకుంటున్న డిఆర్ఎం రామకృష్ణ